నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 11

### సమన్వయంతో వ్యవహరించి

# అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనులో ఇటీవల అక్రమ నిర్మాణాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్నాయి. అదే విధంగా రహదారులపై అక్రమ పార్కింగ్ సమస్య నివాసితులతో పాటు వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతోంది. రోజురోజుకు పెరిగిపోతున్న సమస్యపై గత కొంత కాలంగా నివాసితులు మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఫిర్యాదులు చేస్తున్నారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ డివిజనులో శుక్రవారం పర్యటించారు.పర్యటనలో భాగంగా అశోక్ కాలనీని సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడారు.వారి సమస్యలను సావధానంగా విన్నారు.కాలనీ రోడ్లపై వాహనాల పార్కింగ్, రోడ్లను ఆక్రమించి షెడ్లను నిర్మించడం వంటి విషయాలపై ఎమ్మెల్యేకు నివాసితులు ఫిర్యాదు చేశారు.అంతేకాకుండా కొందరు వాహనాల పార్కింగ్ ఫీజులను వసూలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దానిపై సీరియస్ గా స్పందించిన మంత్రి మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు.వాహనాలను రహదారులపై పార్కింగ్ చేసే విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు ఇబ్బందులకు గురి చేసేది ఎంతటి వారైనా సరే ఉపేక్షించేదని లేదని హెచ్చరించారు.అనంతరం బస్తీ దవాఖానా సందర్శించి అక్కడి సాధకబాధకాలను తెలుసుకున్నారు.రాష్ట్ర అవతరణ తరువాత సనత్ నగర్ నియోజకవర్గం నిజమైన అభివృద్ధిని చూసిందన్నారు.సనత్ నగర్ పారిశ్రామిక వాడలో వంద కోట్ల రూపాయలతో అండర్ పాస్ పనులకు బిఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు.కాంగ్రెస్ వచ్చాక ఆ పనులను రద్దు చేసిందని ఆరోపించారు.ప్రజాపాలన పేరుతో బీరాలు పలకడం తప్పితే ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలను గుప్పించారు.డివిజన్ల డీలిమిటేషన్ అశాస్త్రీయంగా ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు.ప్రభుత్వం సక్రమంగా విభజన చేయకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డీసీ శ్రీనివాస్, ఈఈ వెంకటనారాయణ,జలమండలి జీఎం ప్రభాకర్, వీధి దీపాల విభాగం డీఈ శిరీష, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,నాయకులు సురేశ్ గౌడ్,ఖలీల్,నోమన్, జమీర్,రాజేశ్ ముదిరాజ్,శేఖర్,వసీం,బాలరాజ్,షౌకరత్ తదితరులున్నారు.

## కూకట్‌పల్లి ట్రాఫిక్ సిఐగా జి. తిమ్మప్ప



కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ గా జి. తిమ్మప్ప బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు బదిలయ్యారు. ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్లో డిఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా అని అన్నారు. ప్రజలు, వాహనదారులు, ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తమతో సహకరించాలని సీఐ తిమ్మప్ప కోరారు.

### డ్రగ్స్ నేరగాళ్లపై రౌడీషీటర్ల తరహా

# ప్రత్యేక నిఘా పెడతాం

- నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్
- హైదరాబాద్‌లో డ్రగ్స్ నియంత్రణకు పకడ్బందిగా ప్రత్యేక చర్యలు
- డ్రగ్స్ నియంత్రణపై కేంద్ర,రాష్ట్ర ఏజెన్సీలతో సమన్వయ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సమజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు మహమ్మారిని ఏరిపారివేసేందుకు పకడ్బందిగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిచే రౌడీషీటర్లపై ఏటువంటి నిఘా ఉంచుతామో, డ్రగ్స్ నేరగాళ్లమీద,పెడ్లర్లపైనా అదే తరహాలో ప్రత్యేక నిఘా ఉంటుందని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణ చర్యల్లో భాగంగా బంజారహిల్స్‌లోని టిజిఐసిసిసిలో శుక్రవారం నగర సి.పి. వి.సి. సజ్జనర్ అధ్యక్షతన అత్యున్నత స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ భేటికి ఐ.టి.,డి.ఆర్.ఐ., ఎన్.సి.బి.,ఎక్సైయిజ్,కౌంటర్ ఇంటెలిజెన్స్, ఈగల్,ఎఫ్.ఆర్.ఆర్.వో తదితర కేంద్ర,రాష్ట్ర ఏజెన్సీల అధికారులు హాజరయ్యారు. నగరంలో మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌కు చెక్ పెట్టేందుకు "హైదరాబాద్ నార్కొటిక్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్"(హెచ్–న్యూ)ను మరింత బలోపేతం చేస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న బృందాలకు అదనంగా మరో నాలుగైదు కొత్త బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు,క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ,నిందితుల అరెస్టుల్లో ఈ బృందాలు ఎంతో కీలకంగా వ్యవహారిస్తాయన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన ఆనేది ఒక్క రోజుతో ముగిసే ప్రక్రియకాదని,అది నిరంతర పోరాటమన్నారు. ఈ క్రమంలో అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పనిచేయాలని,ఇకపై ప్రతి నెల అన్ని ఏజెన్సీలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి,

మిగతా 2లో

## యూసుఫ్‌గూడ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- అధికారులతో కలిసి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పర్యటన
- నాడు ప్రజల ఆశీర్వాదం... నేడు సమస్యలకు పరిష్కారం!

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ శాసనసభ్యులు వి. నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడ బస్తీ, ఎల్.ఎన్. నగర్ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన వెంట జల మండలి, విద్యుత్ శాఖ, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

**ప్రత్యక్షంగా సమస్యల పరిశీలన:** ఎమ్మెల్యే నవీన్ యాదవ్ బస్తీలలో పర్యటించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు, వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ప్రధానంగా డ్రైనేజీ సమస్య, నీటి కొరత ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కరెంట్ స్తంభాల సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలన్నింటినీ శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్, వాటిని త్వరలో

మిగతా 2లో



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై యువతకు ప్రత్యేక అవగాహన

## రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి జె. సత్యనారాయణ








సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాన్ని సాధించుటలో యువత కీలక పాత్ర పోషించాలని రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారి జె. సత్యనారాయణ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ జిల్లానుంచి యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలనుంచి 200 మంది,వాసవి ఇంజనీరింగ్ కళాశాలనుంచి 200 మంది, బి.జె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలనుంచి 100 మంది విద్యార్థులు సమ్మిట్‌ను సందర్శించారు. విభిన్న రంగాల్లో ఏర్పాటు చేసిన సాంకేతిక పరిజ్ఞాన స్టాల్స్‌ను విద్యార్థులు ప్రత్యేకంగా వీక్షించారు. డిజిటల్ లీడర్‌షిప్-ఏఐ,ఎం.ఎల్ అండ్ ది నెక్స్ట్ వేవ్ ఆఫ్ ఐ.టి. ఇన్నోవేషన్ అనే మొదటి సెషన్‌లో యుఐడిఏఐ మాజీ చైర్మన్ అండ్ రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారి జె. సత్యనారాయణ,మాస్టెక్ డిజిటల్ చీఫ్ డెలివరీ ఆఫీసర్ జితేంద్ర పుచ్చా,అవికా సిటివో శ్రీనివాస్ ఆత్రేయ,క్వైలిస్ సిఈవో కిశోర్ ఉప్పలపాటి,భవిష్యత్‌లు, కృతిమ మేధ మెషిన్ లెర్నింగ్ ప్రాముఖ్యత గురించి వారు ప్రత్యేకంగా విద్యార్థులకు వివరించారు. యువత పరిశోధనాత్మకంగా ఉండాలని, స్వదేశీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్స్,డేటా మోడల్స్‌ను రూపొంది ంచడానికి, అభివృద్ధి చేయడానికి యువత ᐟను ప్రోత్స హించాలన్నారు. " హై పొటెన్షి యల్ సెక్టార్స్ పేషింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ"అనే రెండవ సెషన్‌లో రిటైర్డ్ ఐఏఎస్ బి.వి. పాపారావు, టి జి ఉన్నత విద్యా మండలి చైర్‌పర్సన్ డా. బాలకిష్టారెడ్డి,టి. వర్క్స్ సి.ఈ.ఓ. జోగిందర్ తనికెళ్ళ తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న రంగాలపై విద్యార్థులకు తగిన అవగాహన కల్పించారు. విద్యార్థులు చురుగ్గా విని తమ తమ ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలను అడిగితెలుసుకున్నారు. యువత రేపటి భవిష్యత్తు అని,వారి ఆఓచనలే తెలంగాణ 2047ను రూపొందిస్తాయని వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి,డి.ఐ.సి. జి.ఎం. పవన్‌కుమార్,కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్లు డా. కె. చంద్రశేఖర్,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వార్డుల విభజనపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం





చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న వార్డుల విభజన పూర్తిగా తప్పుల తడకగా, ప్రభుత్వం అనుకూలంగా రూపొందించారని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆరోపించారు.విభజన ప్రక్రియలో పారదర్శకత లేకుండా, ప్రతిపక్షాలను పక్కన పెట్టి నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు మండిపడ్డారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు డివిజన్ మ్యాప్‌లు అందించకపోవడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమని అన్నారు.మ్యాప్‌లు లేకుండా అభ్యంతరాలు ఎలా వ్యక్తం చేయగలమని ప్రశ్నించారు.నేషనల్ హైవేలను వదిలి చిన్న చిన్న మురికి కాలువలను హద్దులుగా నిర్ణయించడం అన్యాయమని, ఒకే కాలనీని రెండు డివిజన్లుగా చీల్చడం ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ఉన్నాయని అన్నారు.ఒక డివిజన్‌ను పెద్దగా, మరొకదాన్ని చిన్నగా అసమానంగా రూపొందించడం పూర్తిగా తప్పని అన్నారు.కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకే మ్యాప్‌లు ఇస్తూ, ప్రతిపక్షాలు, ప్రజలను విస్మరించడం దారుణమని అన్నారు.అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కు అనుకూలంగా అధికారులు పని చేస్తున్నారని విమర్శించారు.ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రజలకు డివిజన్ మ్యాప్‌లు అందించకపోవడం పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు.ఈ నేపథ్యం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, వాలా హరీష్ రావు,రోజా, శ్రీనివాస్ రావు, రామకృష్ణ గౌడ్, కిరణ్ యాదవ్,అల్లావుద్దీన్, గౌస్,బాలరాజు, సంతోష్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు సంఘటిత పోరాటం చేయాలి

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:దివ్యాంగులు తమ హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటం చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్ పేట డివిజనులోని వివేకానంద కమ్యూనిటీ హాల్లో శుక్రవారం జరిగిన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.6వేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ దివ్యాంగులకు హామీనిచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కనీసం అందుకు సంబంధించిన వీసెత్తు మాట కూడా ఎత్తడం లేదన్నారు. తమ నిర్లక్ష్య వైఖరి ద్వారా అన్యాయం చేస్తోందన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చకుండా దివ్యాంగులను మోసం చేసిందని ఆరోపించారు.హక్కులను సాధించుకోవడానికి దివ్యాంగులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.మానసిక దివ్యాంగులకు కూడా ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు.బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దివ్యాంగులకు వివిధ రకాల పరికరాలు,వాహనాలు అందించామన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి బిఆర్ఎస్ సాకారం చేసిందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ మాయమాటలు చెప్పి మోసపుచ్చుడంతోనే సరిపెడుతోందని విమర్శలు గుప్పించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని దివ్యాంగులకు దుప్పట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు.మనిషి ఎంత సంపాదించిన వెంట ఏమి తీసుకెళ్లరని, పేదలకు సాయం అందించి అండగా నిలిచినప్పుడు అసలైన గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రోజా రెడ్డి,బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్,సురేశ్ గౌడ్,పీయూష్ గుప్తా,గోపిలాల్ చౌహాన్,వనం శ్రీనివాస్, ఆకుల రాజు,ప్రదీప్ గౌడ్,హరిసింగ్,గులాబ్ సింగ్ తదితరులున్నారు.

# యూసుఫ్‌గూడ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి :**

పరిష్కరిస్తానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు: సమస్యల పరిష్కారంపై అధికారులకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు స్పష్టమైన సూచనలు చేశారు: "ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. "ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యమని, తన నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నేరగాళ్లపై రౌడీషీటర్ల తరహా ప్రత్యేక నిఘా పెడతాం

**మొదటి పేజీ తరువాయి :**కేసుల పురోగతిని సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. డ్రగ్స్ కట్టడికి అత్యాధునీక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాత కేసులు,నిందితుల కదలికలు,కొత్త నేర పద్ధతులపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని మార్పిడి చేసుకోవాలని ఆయన సమావేశంలో నిర్ణయించారు. డ్రగ్స్ రవాణా,వినియోగంలో విదేశీయుల పాత్రపై సమావేశంలో సుధీర్ఘంగా చర్చించారు. విమానాశ్రయాల్లో ప్రయాణికుల సమాచారం ఆధారంగా సంబంధిత ఏజెన్సీస్,నిరంతరం సమన్వయం చేసుకుంటూ అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టడంపైకూడా ప్రత్యేకంగా చర్చించారు. డ్రగ్స్ రవాణాకు కొరియర్ సర్వీసులు వేదికగా మారుతున్న నేపథ్యంలో వాటిపైనాకూడ ప్రత్యేక దృష్టిని సారించాలని, వైద్యంకోసం నగరానికివచ్చి,ఆసుపత్రుల్లో చేరకుండా తిరుగుతున్న విదేశీయుల వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, ఇలాంటి వారి వివరాలను డి.ఆర్.ఐ.,ఎఫ్.ఆర్. ఆర్.ఓ. అధికారులతో పంచుకుని వారిని వెంటనే ట్రాక్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సి.పి. అవినాష్ మహంతి, ఐ.బి. జాయింట్ డైరెక్టర్ తిరుగణన సంబంధన్,డి.ఆర్.ఐ. డిప్యూటీ డైరెక్టర్ గురు రాజేష్,ఎన్సీబి అసిస్టెంట్ డైరెక్టర్ విష్ణువర్ధన్,ఈగల్ టీమ్ డి.ఐ.జి. అభిషేక్ మహంతి,సి.ఐ.ఎస్.ఎఫ్. డి.ఐ.జి. మొహంకా,ఎఫ్.ఆర్.ఆర్.వో అప్పలనాయుడు,ఇంటలిజెన్స్ ఏస్పీ భాస్కరన్,నగర ఎస్.బి. డి.సి.పి. కె. అపూర్వరావు,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్,డి.ఆర్.ఐ. అసిస్టెంట్ డైరెక్టర్ అనురాగ్ సింగ్, తెలంగాణ అబ్కారి శాఖ జాయింట్ కమీషనర్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# హరిహరసుతుని కృపకు పాత్రులు కావడం మహా అదృష్టం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కలియుగంలో మనసులను ఉద్ధరించడానికి భగవంతుడు ఎన్నో అవతారాలు ధరించాడని, అటువంటి అవతారమే హరిహరసుతుడు అయ్యప్ప స్వామి అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎచ్ఏఎల్ కాలనీలో పంబూ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, కాలనీ వాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయ పాటల విభావరి!!...



తేజస్విని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్రేయ పాటల విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది.ఎస్.బీ.సుధాకర్ ఆధ్వర్యంలో ఈ పండుగ జరిగింది. మాజీ గవర్నర్ బండారు దత్తా త్రేయ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ప్రతిభా వంతులకు పురస్కారాలను ప్రధానం చేశారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లనూ విడగొట్టాలి

## బీఆర్ఎస్ నేత జోగు శ్రీనివాస్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ లో డివిజన్ ల పునర్విభజనలో భాగంగా మల్కాజిగిరిలో పాత 6 డివిజన్ లలో 4 డివిజన్ లను ముక్కలు ముక్కలుగా చేసి, కొత్తగా మరో 4 డివిజన్లు పెంచారు కానీ మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను ఎందుకు విడగొట్టలేదని బీఆర్ఎస్ మల్కా జిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్ ప్రశ్నించారు. ఈ డివిజన్ లలో 50, 60 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నా ఎందుకు విడగొట్టలే దని, వెంటనే విడగొట్టి అదనంగా మరో 3 డివిజన్ లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఆయన, బహు జన కులాల చైతన్య వేదిక నాయకులతో కలిసి మల్కాజిగిరి సర్కిల్ కార్యా లయానికి వెళ్ళి మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లను కూడా విడగొట్టా లని కోరుతూ జీహెచ్ఎం సీ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఇకనైనా మల్కాజిగిరి సర్కిల్ అధికారులు డివిజన్ ల పునర్విభజనలో పక్షపాతం చూప కుండా పారదర్శకంగా పని చేయాలని జోగు శ్రీనివాస్ సూచించారు. ఈ విషయమై మల్కా జిగిరి సర్కిల్ అధికారులు పునరాలోచించి మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను కూడా వెంటనే విడగొట్టాలని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయ కులు పాల్గొన్నారు

## వీధి ఆహారం తప్పుదారి పట్టించే ఆహార లేబుల్ వెనుక ఉన్న శాస్త్రాన్ని వంటల అన్వేషకుడు, అనుభవ్ సప్రా వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: క్రిస్పీ పకోరాల నుండి రుచికరమైన సమోసాల వరకు, భారతదేశం అంతటా వీధి ఆహారం ఒక భావోద్వేగం. అయినప్పటికీ ప్రతి సంపూర్ణంగా వేయించిన చిరుతిండి వెనుక నూనె యొక్క కనిపించని పాత్ర ఉంది, ఇది దానిని సాధ్యం చేస్తుంది. పాడ్‌కాస్ట్ సిరీస్‌లో పాక అన్వేషకుడు ఢిల్లీ ఫుడ్ వాక్స్ వ్యవస్థాపకుడు అనుభవ్ సప్రా ఉన్నారు, అతను వీధి ఆహారంలో వంట నూనెల పాత్రను సులభతరం చేస్తాడు, తప్పుదారి పట్టించే ఆహార లేబుల్‌ల చుట్టూ ఉన్న గందరగోళాన్ని తొలగిస్తాడు. "సైలెంట్ హీరో: ది సైన్స్ ఆఫ్ వాట్ వి ఈట్" అనే మొదటి ఎపిసోడ్‌లో, విక్రేతలు పామ్ ఆయిల్‌ను ఎందుకు విస్తృతంగా ఉపయోగిస్తారో అనుభవ్ వివరిస్తాడు. దాని అధిక-వేడి స్థిరత్వం, తటస్థ రుచి స్థిరమైన వేయించే పనితీరు భారతీయ స్నాక్స్ యొక్క సిగ్నేచర్ క్రిస్పనెస్‌ను అందించడంలో సహాయపడతాయి. "పామ్ ఆయిల్ లేదా? మోసపోకండి," అనే తదుపరి ఎపిసోడ్‌లో, అతను "పామ్ ఆయిల్ లేదా" లేబుల్‌ల పెరుగుతున్న తరంగాన్ని ఈ ట్యాగ్‌లు తరచుగా ఆరోగ్యం గురించి తప్పుదారి పట్టించే అవగాహనలను ఎందుకు సృష్టిస్తాయో చర్చిస్తాడు. అనుభవ్ కొనుగోలుదారులు ఫ్రంట్-ఆఫ్-ప్యాకెట్ వాదనలపై ఆధారపడకుండా మొత్తం పదార్థాల జాబితాలు పోషకాహార వాస్తవాలను చదవాలని కోరుతున్నారు. పామాయిల్ సహజంగా కొలెస్ట్రాల్ రహితంగా ఉంటుంది, ఎందుకంటే కొలెస్ట్రాల్ జంతువుల ఆధారిత కొవ్వులలో మాత్రమే కనిపిస్తుంది. సమతుల్య ఆహారం లో భాగంగా వినియోగించినప్పుడు, పామాయిల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై తటస్థ ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో టోకోట్రియానాల్స్ అని పిలువబడే విటమిన్ %జు% సమ్మేళనాలు కూడా ఉన్నాయి, ఇవి వాటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలు సెల్యులార్ హృదయనాళ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంలో సంభావ్య పాత్రకు గుర్తింపు పొందాయి. ఐ సి ఎం ఆర్ - ఎన్ఐఎన్ 2024 మార్గదర్శకాలను పునరుద్ఘాటిస్తూ, కొవ్వులు ముఖ్యమైన కొవ్వు ఆమ్లాల (%జుఫీూ%) రోజువారీ అవసరాలను తీర్చడానికి తగిన మొత్తంలో నూనెలు/కొవ్వులను ఉపయోగించాలని వివిధ రకాల నూనెగింజలు, గింజలు, న్యూట్రిస్రియల్స్ చిక్కుళ్ళు ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. భారతదేశం తన తినదగిన నూనె పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి చేస్తున్న విస్తృత ప్రయత్నాలను కూడా అనుభవ్ ప్రస్తావించారు. భారతదేశ జాతీయ తినదగిన నూనెల మిషన్ - ఆయిల్ పామ్, ఈశాన్య రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా, 2025-26 నాటికి ఆయిల్ పామ్ విస్తీర్ణాన్ని అదనంగా 6.5 లక్షల హెక్టార్లకు, చివరికి 2029-30 నాటికి 16.71 లక్షల హెక్టార్లకు పెంచడం దీని లక్ష్యం.

## "అర్థమునకు సాటి అవని లేదు" పుస్తకావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ : ప్రముఖ రచయిత డాక్టర్ ఇ. యాదగిరి రచించిన అర్థమునకు సాటి అవని లేదు త్రిశతి పద్యమాల పుస్తకావిష్కరణ సభ తెలంగాణ భాష సాంస్కృతి శాఖ సౌజన్యంతో మానస ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశమందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ లక్ష్మీనరసింహ సాంస్కృతిక సంస్కృ తంధ్ర కళాశాల పూర్వ ప్రాచార్యులు ఆచార్య సంగలభట్ల నర్సయ్య పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రచయిత యాదగిరి వృత్తిరీత్యా డాక్టర్ అయినప్పటికీ చిన్ననాటి నుంచే రామాయణం, మహాభారతం లాంటి పుస్తకాలను చదివి పుస్తకాలు రాయాలని ఆకాంక్ష పెరగడం అభినందనీయమన్నారు. యాదగిరి రచించిన పద్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో అద్భుతంగా రచించారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. ఆలోచన కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య పరిమి నరసింహం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత కార్టూనిస్ట్ బ్నిం, ఆచార్య మసన చెన్నప్ప , డాక్టర్ జి. గౌతమి దేవి, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు అలాగే బండారుపల్లి రామచంద్రరావు, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మానవసేవే మాధవ సేవగా భావించి... నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న శివ లాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంగళారపు మహేష్ యాదవ్ .... **సోమాజిగూడ/మేజర్ న్యూస్**

# 15న రవీంద్రభారతి ప్రాంగణంలో బాలు విగ్రహావిష్కరణ

- **ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు**
- **సాయంత్రం సినీ సంగీత దర్శకులు, గాయకులచే బాలు సంగీత స్వర నీరాజనం**



రవీంద్ర భారతి మేజర్ 12 : ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాన గాంధర్వుడు పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు ఎన్. అచ్యుత రామరాజు, కార్యదర్శి బి. ఎస్. కృష్ణమూర్తి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, భారత పూర్వ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. వేడుకలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే దానం నాగేందర్, సంగీత నాటక అకాడమి చైర్ పర్సన్ డాక్టర్ అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెల, కార్పొరేటర్ పి. విజయారెడ్డి తదితరులు పాల్గొంటారని వివరించారు. బాలు విగ్రహావిష్కరణ అనంతరం రవీంద్రభారతిలో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు పాడుతా తీయగా బాలు నివాళిగా సినీ సంగీత స్వర నీరాజనం నిర్వహిస్తామని ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, సినీ నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. మ్యూజిక్ గ్రూప్ సంస్థ 1982లో డాక్టర్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా చేతుల మీదుగా ప్రారంభమైందని బి. ఎస్. కృష్ణమూర్తి తెలిపారు. ఎన్నో వందల కార్యక్రమాలు, వందల మంది సంగీత కళాకారులతో దశాబ్దాలుగా స్వర ప్రస్థానం చేస్తున్నదని వారు వివరించారు. నాలుగు దశాబ్దాలుగా బాలుతో అనుబంధం కలిగి దేశ విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి బాలు నీడలో వృక్షంలా ఎదిగిందని వారు వివరించారు. రవీంద్రభారతిలో బాలు స్థాపించిన ఘంటసాల మాస్టర్ విగ్రహం పక్కన తన విగ్రహం కూడా ఉండాలని ఆయన పలు మార్లు చెప్పారని, అందుకే కొన్నేళ్లుగా తమ సంస్థ అక్కడ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేసిందని చెప్పారు. ఆ ప్రయత్నం ఇన్నాళ్లకు ఫలించిందని సంతృప్తి వ్యక్తం చేశారు. బాలు విగ్రహాన్ని తమ సంస్థ తయారు చేయించిందని, రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బాలు జ్ఞాపకాలు పాటలతో రవీంద్రభారతి వేదిక అవుతుందని, మ్యూజిక్ సంస్థ బాలుకు సగర్వంగా సమర్పిస్తున్న స్వర వనం అని ఎన్.అచ్యుత రామరాజు, బి. ఎస్.కృష్ణమూర్తి తెలిపారు. కళాభిమానులు సంగీత ప్రియులు ఎంట్రీ పాసుల కోసం 14వ తేదీ సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భవిష్యత్తులో రాష్ట్రంలో మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ ఏ విజయం సాధిస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మా ధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ బిఆర్ఎస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు...ముఖ్యంగా ఇటీవల విభజించిన డివిజన్లలో పరిధులు కు సంబంధించి ఇబ్బందులు ఉంటే తెలపాలని ఎమ్మెల్యేని కోరారు... అలాగే విభజించిన పరిధులు కొన్ని చోట్ల వేరే నియోజకవర్గంలోకి వెళ్లడం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది కాబ ట్టి అన్ని పరిశీలించి సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు.... అలాగే రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని అన్నారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వేలకోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని అప్పుడు జరిగిన పనులు తప్ప నేడు జరిగిందేమీ లేదని అన్నారు ..అందుకనే ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధినీ వివరిస్తూ గట్టిగా కృషి చేయాలని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI AT: L B NAGAR**
**O. S. NO. 1340 OF 2025**

**Between**
1. SRI.S.SURESH S/o.E.Subramanyam
2. KUM.S.V.S.SHAILAJA, D/o.S.Suresh, plaintiffs above all are R/o.H.No.3-10-93,GokhaleNagar, Ramanthapur, Amberpet, Medchal Malkajgiri District.

**......PLAINTIFFS**

**AND**

1. The Thasildar Uppal Mandal, Madchal-MalkajgiriDistrict,
2. All Concerned

**..DEFENDANTS**

Please take notice to all concerned that the above plaintiffs have filed above suit against all concerned to declared that the S.Suresh & S.V.S.Shailaja herein are the only legal heir Late S.SUSHEELARANI, died on 20-10-2015 and to declaring the plaintiffs are the absolute co owners and sharers of the suit schedule property as the legal heirs of the deceased, Late Smt. S.SUSHEELARANI, who was the original owner of the same against the defendants pending in the file of IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI AT: L B NAGAR

**SCHEDULE OF THE PROPERTY**

Semi-finished Residential All that No.G1, the in Ground Floor 500 Sq.feet. with along of consisting of SAIKRUPA plinth area, including Sq. Yds., or 19.2 Sq.Mtrs. 300 Sq.yd., or No.25. common areas, 23 Plot undivided share of land admeasuring in Survey Nos.5/1 & 5/2, Situated at Block No.10 Gokulnagar, Ramanthapur Village, Uppal Mandal and Municipal-250.8 Sq.mtrs.. being constructed on out of total land admeasuirng it, Ranga Reddy bounded by entire property: Dist. Under S.R.O. Uppal. **NORTH** :: Plot No.23. **SOUTH** :: Plot No.27. **EAST** :: Road.**WEST** :: Plot No.24.

**RESIDENTIAL PORTION NO.91. IN GROUND FLOOR IS BOUNDED BY:**
**NORTH** :: Staircase & Common Passage. **SOUTH** :: Open to Sky. **EAST** :: Parking. **WEST** :: Portion No.G2.

Please take Notice further the above suit is posted on 29-12-2025 at 10.30am for your appearance either in person or through. Advocate failing which the matter will be determined as per law.

**//BY ORDER OF THE HON'BLE COURT//**
**D.SRIDEVI**
ADVOCATE
## 9-5-1 Champapet x Road
Champapet, Hyderabad.

# బీసీల భావోద్వేగాలతో చెలగాటమాడొద్దు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల భావోద్వేగాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు, జర్నలిస్టు జూలూరి గౌరీ శంకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ఆలోచన పరుల వేదిక ఆధ్వర్యంలో బీసీ ఉద్యమ నాయకుడు డాక్టర్ వేములవాడ మదనమోహన్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఈశ్వర చారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వారి కుటుంబానికి రూ . కోటి ఎక్స్గ్రేషియా తో పాటు, భార్యకు ఉద్యోగం, పిల్లలకు ఉన్నతమైన విద్య అందించేలా హామీ ఇవ్వాలని కోరారు. చనిపోయి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏటువంటి ప్రకటన చేయకపోవడం, వారి కుటుంబాన్ని పరామర్శించకపోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నాడని అన్నారు. మూడు కోట్ల బీసీలను కాదని 3 వేల కోట్ల కోసం స్థానిక సంస్థలు ఎన్నికలు జరపడం హాస్యాస్పదమన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మేరకు మాత్రమే కాంగ్రెస్ కు బీసీలు ఓటు వేసి అధికారం అప్పగించినట్లుగా తెలిపారు. బీసీల కామారెడ్డి డిక్లరేషన్ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈశ్వర చారి మరణం బీసీలను ఒకే వేదిక మీదికి వచ్చేలా ఆలోచింప చేసినట్లు చెప్పారు. తెలంగాణపై సాంస్కృతిక దాడి సైతం జరుగుతున్నట్లుగా తెలిపారు. చావులొద్దని బహుజన రాజ్యాధికారం రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ బీసీ ఉద్యమం దేశవ్యాప్త ఉద్యమానికి దారితీస్తుందని అన్నారు. ఈ సమావేశంలో వాన పట్ల సుబ్బయ్య, అరసం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్, ఎండి జలాలుద్దీన్, బైరోజు రవీంద్ర చారి ,గుజ్జరపు రామ్మోహన్, కందుకూరు నరేందర్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## దివంగత నేత సత్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేస్తాను : అనిల్ కుమార్ యాదవ్





కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మసీద్‌బండకు చెందిన, ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఆయుపట్టుగా గుర్తింపు పొందిన నాయకుడు దివంగత నేత మారబోయిన సత్యనారాయణ యాదవ్ పరమపదించి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన సోదరుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎం. భిక్షపతి యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు భారీగా హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ద్వితీయ కుమారుడు, కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ "సత్యనారాయణ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజల మనసుల్లో 'సత్తన్న'గా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచింది. ఆయన ఆశయ సాధనకు, ప్రజాసేవ మార్గంలో నేను 'సత్యనారాయణ సేవా సమితి' ద్వారా కొనసాగిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాను," అని తెలిపారు. స్థానిక ప్రజల అభ్యున్నతి కోసం సత్యనారాయణ చూపిన మార్గంలో తన సేవలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అనిల్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకట్ నాయక్ అండగా ఉంటా.. పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్,ఆల్విన్ కాలనీ డివిజన్ ఇందిరా హిల్స్ కాలనీ కి చెందిన సీనియర్ నాయకులు, కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్ అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ వెంకట్ నాయక్ నివాసానికి వెళ్లి ఆయన పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వెంకట్ నాయక్ అనారోగ్యం కు గురవడం బాధాకరం అని అన్నారు. త్వరగా కోలుకోవాలని , అధైర్యపడకూడదు అని, కుటుంబ సభ్యులను యోగక్షేమాలు అడిగి తెలుసుకోని వారికి ధైర్యం చెప్పారు. త్వరితగతిన కోలుకోవాలని, వెంకట్ నాయక్ కు అన్ని విధాలుగా అండగా ఉంటానని చైర్మన్ గాంధీ తెలియచేశారు.



## ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిపాలైన మైనారిటీ గురుకుల విద్యార్థులు

### విద్యార్థులను పరామర్శించిన అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బాగ్ లింగంపల్లి లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం రాత్రి అన్నం తిన్నాక 16 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారు. చారు, పప్పు, పెరుగు తిన్నామని విద్యార్థులు తెలిపారు. రాత్రి నుండే పలువురు విద్యార్థులు తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలు , తీవ్ర అస్వస్థత గురయ్యారు. వెంటనే కింగ్ కోటి క్లస్టర్ ఎస్ పి హెచ్ ఓ డాక్టర్ సాయిబాబా విద్యార్థులను అంబులెన్స్ లో వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ జిల్లా కింగ్ కోఠి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు వైద్య బృందాన్ని ఏర్పాటు చేసి 16 మంది విద్యార్థులకు వైద్యం అందించారు. వారి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడటంతో చిల్డ్రన్ వార్డుకు షిఫ్ట్ చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కడుపునొప్పి, డి హైడ్రేషన్ కారణంగా అవస్థకు గురయ్యారని వారందరికీ వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నామన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి జిల్లా హాస్పిటల్ చిల్డ్రన్ వార్డుకు వచ్చి విద్యార్థుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఒ డాక్టర్ శ్రీకళ డాక్టర్ విజరత్, డాక్టర్ సోమశేఖర్, ఎల్ టి నరసింహారెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ శమంతకమణి, గ్రేడ్ టు పద్మ, సాహేద బేగం ఇతర వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

## కూకట్‌పల్లిలో ఘనంగా సంగీత సాయంత్రం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్‌పల్లి లోని ప్రేకాస స్టూడియోలో తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి ఆధ్వర్యంలో సంగీత సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వివిధ చిత్రాల్లో పాటలు పాడిన గాయకులు తమ గానంతో హాజరైన వారిని అలరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లాలయ్య చౌదరి మాట్లాడుతూ, "సంగీత విభావరి ద్వారా కొత్త కళాకారులను తీర్చిదిద్దుతూ కళా అభివృద్ధికి కృషి చేస్తున్నాము అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతిభావంతులకు వేదిక కల్పించడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి సీఐ కె.వి. సుబ్బారావు, ఆత్మీయ అతిథులుగా రవికుమార్, గౌరవ అతిథులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, అపర్ణ, సుధాకర్ రావు (యూఎస్ఏ), ఎన్టీవీ సీనియర్ జర్నలిస్టు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయకులు భీం రావు, మాన్ సింగ్, శ్రీశైలం, భార్గవి, రమణీ, పద్మ, చందన, సరిత తదితరులు తమ గానంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. స్థానిక ఎన్టీవీ జర్నలిస్టు నవీన్ రెడ్డిని నిర్వాహకులు లాలయ్య చౌదరి సన్మానించగా, కళా రంగాన్ని ప్రోత్సహిస్తున్న లాలయ్య చౌదరిని నవీన్ రెడ్డి, ఎన్టీవీ సీనియర్ జర్నలిస్టు గోపాల్ రావు ఘనంగా సన్మానించారు.

## మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన మేడ్చల్ ట్రాఫిక్ జోన్ డీసీపీ రంజన్ రతన్ కుమార్





మియాపూర్,మేజర్ న్యూస్ : వార్షిక తనిఖీ లో భాగంగా మేడ్చల్ ట్రాఫిక్ జోన్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీని నిర్వహించారు. పోలీసులతో పరేడ్ నిర్వహించి వారి విధులు, తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ లో రికార్డ్ లు క్షుణంగా పరిశీలించారు. స్టేషన్ మొత్తం పనితీరు, రికార్డుల నిర్వహణ, క్రమశిక్షణ,పనితీరుపై డీసీపీ రంజన్ రతన్ కుమార్ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## సేవకు పురస్కారం!! :



రమేష్ పగడాల (సింగర్)– నిజాంపేట. పవిత్ర బంధం పెద్దరికం భారతీయుడు పెద్ది సినిమా పాటలను ఆలపిస్తున్నారు. వందేమాతరం / జేసుదాసు ఇష్టమైన గాయకులు. పేద పిల్లలకు స్కూల్ ఫీజులు అనాధలకు సహకారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. త్యాహరాయ గానసభలో గ్లోబల్ పీస్ అవార్డు అందుకున్నారు. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# 28న బీసీ జన భోజనాల మహోత్సవాన్ని విజయవంతం చేయండి : బీసీ నేతలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఈ నెల 28 వ తేదీన హైదరాబాద్,ఆటోనగర్ లోని అనన్య రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న బీసీ జన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు బీసీ నేతలు కోరారు. బీసీ జనభోజన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం,పోస్టర్ ను శుక్రవారం ప్రవలి గార్డెన్స్ లో పలువురు బీసీ నేతలు ఆవిష్కరించారు.

తెలంగాణలోని 130 బీసీ కులాల సాంస్కృతిక ఐక్యత ఆర్థిక స్వావలంబన రాజకీయ సాధికారతకై పునాదిగా అనేక ఉద్యమాలకు ఊపిరిపోసిన ఎల్.బి.నగర్ గడ్డ మీద, సబ్బండ బీసీ కులాల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు,గాను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బీసీ లము "కలిసి తిందాం – రాజ్యాధికారాన్ని పంచుకుందాం" అన్న నినాదంతో బీసీ జన భోజనాల మహోత్సవం కార్యక్రమాన్ని అందరి సహకారంతో నిర్వహించ తలపెట్టామని వారు చెప్పారు.ప్రతి బీసీ బిడ్డ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీ నేతలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ యాదవ్ కుంట్లూరు వెంకటేష్ గౌడ్, బొమ్మ రఘురామ్ నేత, కూరెళ్ళ వేములయ్య గౌడ్, సర్దార్ పుటం పురుషోత్తం, గండి జ్యోతి ప్రసాద్ యాదవ్, రాయగిరి ఉదయ్ గౌడ్, పెద్ది జగదీష్ నేత, ఎర్రమాద వెంకన్న, ప్రవీణ్ గౌడ్, కౌలే జగన్నాథం, చామకూర రాజు, కేవీ గౌడ్, విశ్వనాథుల పుష్పగిరి, కొండల్ గౌడ్, సింగారం శ్రీనివాస్, గౌరి విశ్వకర్మ, ఉమా యాదవ్, ఉపేంద్రయాదవ్, బోయపల్లి లింగస్వామి, వీరమల్ల లింగయ్య, బోయపల్లి శ్రీరాములు, పొట్టబత్తిని జ్ఞానేశ్వర్, సాల్వాచారి, జంపాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లు సమతుల్యంగా విభజించాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### డివిజన్ కార్పొరేటర్లతో కలిసి జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ కార్పొరేటర్లు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి ఇటీవల విభజించిన డివిజన్లకు సంబంధించి కొన్ని కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వేరే నియోజకవర్గానికి సంబంధించిన పరిధిలో కూకట్ పల్లి నియోజకవర్గం లో కలవడం.. అలాగే కూకట్ పల్లి నియోజకవర్గంలో వేరే నియోజకవర్గానికి కలవడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని ...అందువల్ల ప్రజలకు కూడా ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉంటుంది కావున ఒకసారి సమీక్షించి ఏ నియోజకవర్గానికి సంబంధించి అవే పరిధిలో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. దానికి సంబంధించిన వినతి పత్రాలు ఇవ్వడం అంద చేశారు ..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహ యాదవ్ ,ఆవుల రవీందర్ రెడ్డి ,జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్ ,మహేశ్వరి శ్రీహరి, సబియా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు ,మాజీ



కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ ,పగడాల బాబురావు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాపరులకు వీడ్కోలు పలికిన డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్:సనత్ నగర్ హనుమాన్ దేవస్థానం లోని అయ్యప్పస్వామి దీక్షాపరులు ఇరుముడులతో శబరిమల కు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు . అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ( ఏఐసీసీ) కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి వారికి సహాయ సహకారాలందించి ఘనం గా సన్మానించి వీడ్కోలు పలికారు. తులసి రామ్ గురుస్వామి, సాయినాథ్ గురుస్వామి, కిషోర్ స్వామి , నాగరాజు స్వామి తదితరులతో పాటు పెద్దయెత్తున పలు వాహనాలలో అయ్యప్ప స్వాములు శబరికి తరలి వెళ్లారు.

# రామ్ గానామృతం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్వరలహరి సంస్థ నిర్వాహకులు అమెరికా వాస్తవ్యులు రామ్ దూర్వాసుల శ్రీ ముఖ కాంప్లెక్స్ లోని అల్లాయిడ్ ఆడిటో రియం లో ఎస్ పీ బాలసుబ్రమణ్యం ,ఘంటసాల పాడిన పాటలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.పాత పాటలు పాడి మన తెలుగు సాహిత్యం ఎంతో గొప్పదని కొనియాడారు.తాను విదేశాలలో ఉన్నప్పటికీ తెలుగు భాష పై ఉన్న మక్కువతో భారత దేశం వచ్చినప్పుడల్లా సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో రేవతి,శ్రీదేవి,శారదా సాయి పాల్గొన్నారు.

## సమాజ సేవకురాలు అంజనీకుమారికి ఘన సత్కారం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :జీవనశైలిలో ,నైతిక వర్తనలో మార్పు రావాలని సమాజసేవకురాలు అంజనీకుమారి అన్నారు. హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంజనీకుమారిని ఘనంగా సత్కరించారు. యువతలో పెరిగిపోతున్న హింసాప్రవృత్తి, దురలవాట్లకు బానిసకావడం డ్రగ్స్‌బారిన పడటం ...ఆందోళన కల్గిస్తుందని ఆమె అన్నారు. రాజ్యాంగం రూపొందించిన చట్టాలు ఉన్నా ప్రతిపౌరునిలో స్వీయ చైతన్యం, సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలగడం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. హ్యూమన్ రైట్స్ సంస్థసభ్యులు చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు.

# పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

### మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండికి చెందిన రాకేష్ తీవ్ర అస్వస్థతకు గురై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశ్రయించడంతో ఆదుకొనేందుకు, వైద్య సేవలకు వీలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్.ఓ.సీ. పత్రాలను సమన్వయకర్త రాజ సుందర్, ఇతర నేతల సమక్షంలో అందించారు.

## ఆర్‌కె పురం రైతు బజార్‌ను డెవలప్‌మెంట్ చేయాలి

### బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబుకు కాంగ్రెస్ నేతల వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని ఆర్ కె పురం రైతుబజార్ డెవలప్మెంట్ చేయాలని మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్ కోరా రు. శుక్రవారం బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబుని, వైస్ చైర్మన్ దేవేందర్ ని కలిసిన వారు వినతిపత్రం సమర్పించారు.వీరి వినతికి చైర్మన్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ రాబో యే15 రోజుల్లో ఆర్ కె పురం రైతు బజార్ ను సందర్శిస్తామని , దీనిలో సమస్యలను గుర్తించి తప్పకుండా పరి ష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, ప్రవీణ్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలేష్ యాదవ్‌తో అఖిల భారత యాదవ సంఘం భేటీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆదర్శ్ నగర్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఒక ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ హాజరైన సందర్భంగా, స్థానిక యాదవ సంఘం నాయకులు ఆయనను కలిశారు. యాదవ సంఘం బలోపేతం, సామాజిక అంశాలపై ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్‌ను కలిసిన వారిలో యూసఫ్ గూడ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏ.సురేందర్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆంజనేయులు యాదవ్, రవి యాదవ్, వెంకటేష్ ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

# వెంకటేశ్వర నగర్‌ను స్వతంత్ర డివిజన్‌గా ప్రకటించాలి : కాలనీవాసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రత్యేక చరిత్ర ఉందని వెంకటేశ్వర నగర్ కాలనీవాసులు అన్నారు. హైదరాబాదు మున్సిపాలిటీ సమయంలోనే ఈ ప్రాంతం కౌన్సిలర్ స్థాయిలో ఉండేదని నివాసులు గుర్తుచేశారు. వెంకటేశ్వర నగర్ బ్లాక్ కమిటీలు, టెంపుల్ కమిటీలు, అఖిలపక్ష నాయకులు కాలనీవాసులు కలిసి 'వెంకటేశ్వర నగర్ జేఏసీ'ని ఏర్పాటు చేశారు. ఆ తరువాత జిహెచ్ఎంసి ఏర్పాటుతో వెంకటేశ్వర నగర్‌ను ఇతర కాలనీలతో కలిపి వివేకానంద నగర్ డివిజన్‌లో విలీనం చేశారని తెలిపారు. వెంకటేశ్వర నగర్‌లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని డివిజన్ పునర్వ్యవస్థీకరణలో అన్యాయం జరిగిందని కాలనీ వాసులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన కొత్త డివిజన్ పునర్విభజనలో వెంకటేశ్వర నగర్ పేరును డివిజన్‌గా చేర్చకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశ్వర నగర్‌ను స్వతంత్ర డివిజన్‌గా ప్రకటించాలి అని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు

సంజీవరెడ్డి, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి,కుమారస్వామి, వెంకటస్వామి సాగర్, వెంకట్ కుమార్, వేముల ఆంజనేయులు, దుర్గ ప్రసాద్, లక్ష్మీ నరసయ్య, కొత్త సత్యనారాయణ, చందుసాగర్, ముకయ్య, మునీశ్వరరావు, సత్యనారాయణ యాదవ్, భీమ్ రావు, బొమ్మ శ్రీధర్, ఓదెల రమేష్, రాగుల యాదగిరి, అరవింద్, రామ్ చందర్, శ్యాము, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో కార్మికులపై ఆగని అధికారుల వేధింపులు

- హైదరాబాద్ సిటీ రీజియన్‌లో ఇన్ ఫ్రా పేరుతో కార్మికులు పడుతున్న ఇబ్బందులను వెంటనే ఆపాలి
- ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలి
- లేనిచో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష చేపడతాం
- ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజా రవాణా వ్యవస్థలో రోజురోజుకీ కార్మికులపై అధికారుల వేధింపులు పెరుగుతున్నాయని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంటే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమై కుటుంబాలు బాగుపడతాయని ఆశించిన కార్మికులకు గత ప్రభుత్వం చూపిన వివక్షతో కలలు కలలుగానే మిగిలాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పొందుపరిచిన ఎన్నికల మేనిఫెస్టోలో మరో మారు కార్మికుల ఆశలు చిగురుస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు నిరంతర కృషి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్ళు పూర్తయిన సమస్యల పరిష్కారంలో ఆశ నిరాశగానే మిగిలిందన్నారు. శుక్రవారం కాచిగూడ డిపో చేంజ్ అవర్ పాయింట్ వద్ద ఐ ఎన్ ఎఫ్ ఆర్ ఏ ( ఇన్ ఫ్రాఊ పేరుతో కార్మికులు పడుతున్న ఇబ్బందులను కె.రాజి రెడ్డి ప్రధాన కార్యదర్శి,డ ఆర్.కిషన్ గౌడ్,కుఫిన్,పర్వతాలు,శంకర్ లు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి డ్యూటీ దిగిన తర్వాత కండక్టర్ లతో ఎస్ ఆర్ లో ఎం.హెచ్.ఎల్ కలెక్షన్ అందులో నుండి ఐ ఎన్ ఎఫ్ ఆర్ ఏ డబ్బులు తీసివేసిన తర్వాత ఎంహెచ్ఎల్ ఈ పీకే కె మరియు నెట్ కలెక్షన్ దానిలో నుండి డిజిటల్ ద్వార వచ్చిన డబ్బులు మరియు టి ఏ వై ఎల్ డబ్బులు తీసివేసిన తర్వాత వచ్చిన ఫేర్ డబ్బుల నుండి ఇన్ ఫ్రా డబ్బులు తీసివేసిన తర్వాత నెట్ క్యాష్ ఈ పీకే వేయాలి. ఈ పీకేనెట్ డబ్బుల యూపీఐ డబ్బులు . ఇంత చేసిన తర్వాత ఎవరైనా సూపర్ వైజర్ ఎస్.ఆర్ లో సంతకం పెడితేనే క్యాష్ తీసుకుంటారు.127 రూట్,222 రూట్ , లో రాత్రీ 8:00 గంటలకు రావాల్సిన బస్సులు డిపోకు 4:00గంటలు లేటుగా మధ్యరాత్రి 00:00 గంటల రావడం జరుగుతుంది ఇంత ఆలస్యంగా మద్య రాత్రీ తర్వాత డిపోకు వచ్చిన వారు సర్వీస్ షెడ్యూలింగ్ ఇన్కమింగ్ టైం, డిపోకు వచ్చిన ఇన్ కమింగ్ టైం, ,మహీళా ఎర్నింగ్ మరియు మహీళా ఎర్నింగ్ నుండి ఇన్ ఫ్రా తీసివేసిన తర్వాత మహీళా ఈ పీకే ఫేర్ పేయిడ్ డబ్బుల నుండి డిజిటల్ డబ్బులు మరియు టి ఏ వై ఎల్ డబ్బులు తీసి వేసిన తర్వాత ఫేర్ పేయింగ్ ఈ పీకే మరియు టోటల్ ఈ పీకే మొత్తం లెక్కలు వేయాలి.ఆ తర్వాత తక్కువ ఈ పీకే రావడానికి కారణాలు తెలియ చేస్తూ రిమార్క్స్ బుక్ లో కౌన్సెలింగ్ వ్రాయాలి. ఇచ్చిన రన్నింగ్ టైం సరిపోక ట్రాఫిక్ జామ్ లో సిగ్నల్స్ మద్య డ్యూటీ చేయడమే చాలా కష్టం.డ్యూటీ చేసి డిపోకు గంటలు గంటలు ఆలస్యంగా రావడం జరుగుతుంది.అంత కష్ట పడి డిపోకు వచ్చిన తర్వాత సంస్థకు ఎలాంటి ప్రయోజనం లేకున్నను ఈ విధంగా ఇన్ఫ్రా పేరుతో కార్మికులపై అదనపు పనిభారం మోపడాన్ని, వేదించటాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. యాజమాన్యానికి అవసరమైన సమాచారం గురించి టిమ్ మిషన్‌లి లో ప్రోగ్రాం తయారు చేసుకోవాలి, కార్మికుల పై ఇన్ఫ్రా వేధింపులు ఆపాలని కె.రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేయనిచో రాబోవు కాలంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయుసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన నిరవధిక నిరహార దీక్షలో కాచిగూడ డిపో నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పెట్టుబడులకు అవకాశం కల్పించిన ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ – 2047 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ను రూ.580 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సహకరించిన ప్రభుత్వ పెద్దలకు కాన్ఫిడరేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఇండస్ట్రియల్ అసోసియేషన్ చైర్మన్ పుట్టపాగ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో యునైటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్ పుల్లెద్దుల సోమశేఖర్, ఎమర్జింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ స్టార్ట్ అప్స్ చైర్మన్ కొమరబత్తిని వెంకట్ లతో కలిసి ఆయన మాట్లాడారు. తమ సంస్థ 25 రంగాలలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లుగా అన్నారు. ఫార్మా, ఫుడ్, వెజిటేబుల్ ,ఫ్రూట్ , మీట్ ప్రాసెసింగ్, రూరల్ వేర్ హౌసెస్, కోల్డ్ స్టోరేజ్స్ వంటి విభాగాలలో పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. గడిచిన రోజులలో సౌత్ కొరియా గవర్నర్ తో సైతం ఈ రంగాలలో పెట్టుబడులపై చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రితో తాము వ్యాపార ఒప్పందం చేసుకున్నట్లుగా తెలిపారు. తమ ఎం ఓ యు మేరకు తమ సంస్థలకు రావాల్సిన రాయితీలను పొందేందుకు ప్రభుత్వాన్ని మరోసారి కలవనున్నట్లు తెలిపారు. ఈ ఎం ఓ యూ కు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కృష్ణారావు, పరిశ్రమల డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ శక్తులతో పాటు తమకు పెట్టుబడులలో భాగస్వామ్యం కల్పించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చిరునవ్వు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం: మాజీ కార్పొరేటర్ బాబు రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో చిరు నీలం, ఆశా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద కార్యక్రమానికి హాజరై 60మందికి సిబ్బంది కి భోజన 30 మంది పారిశుధ్య కార్మికులకు చీరలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు రావు మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో కొంత సేవా కార్యక్రమలకు తమవంతు సహాయం అందించాలనే గొప్ప విషయం అని అన్నారు. పేదలకు సేవ చేసేందుకు సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చిరు నీలంను ఆదర్శంగా తీసుకొని యువకులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ వార్డ్ అధికారి ఏఎంసీ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ ,సుశీల్, వెంకటేష్, భాస్కర్,యువ న్యాయవాది నవీన్ కుమార్, జిహెచ్ఎంసి నాయకులు పోచయ్య, రమేష్, క్రిష్ణ, నర్సింహా, పవన్, ఫణిపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేది క్రీడలే!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొం దించడంతోపాటు తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగే విధంగా తీ ర్చిదిద్దాలని 41 వ, నేషనల్ సీనియర్, కర్యుగి,,14వ, నేషనల్ సీనియర్,పూంసస్,తైక్వాండో చాంపియన్ షిప్ తెలంగాణ తైక్వాండో ,అసోసియేషన్ ఈ కార్యక్రమంలో,ముఖ్య అతిథులు పాల్గొన్న, బిజెపి తెలంగాణ,రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ,, మాజీ ఎంపీ, బూర నర్సయ్య గౌడ్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్, జితేందర్ రెడ్డి, అధ్యక్షులు,అన్నారు. తైక్వాండో నేషనల్ లెవెల్ ,12,13,14, న,2025 పోటీలు గచ్చిబౌలి,ఇండోర్ స్టేడియం శుక్రవారం,జరిగాయి. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. అనంతరం,, తెలంగాణ,రాష్ట్ర అధ్యక్షులు , రామచంద్ర రావు ,మాట్లాడుతూ పి ల్లల్లో వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 10000,మంది పాల్గొనగా విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఆర్గనైజర్ అధ్యక్షులు ,డి,సతీష్ గౌడ్ , జనరల్ సెక్రటరీ, ఏ,ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్,,బాబులాల్, తదితరులు పాల్గొన్నారు

## మహేష్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికైన గోవింద్ రాఠిని సత్కరించిన రిథేష్ జాగిర్దార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్: ఏ.పి.మహేష్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఏన్నికల్లో డైరెక్టర్‌గా ఏన్నికైన గోవింద్‌రాఠిని శుక్రవారం ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి రిథేష్ జాగిర్దార్ ప్రత్యేకంగా గోవింద్‌రాఠినికల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి,శుభకాంక్షలు తెలియజేశారు. గోవింద్‌రాఠినికల్సి సత్కరించిన వారిలో కచ్ దశ ఓస్వాల్ సమాజ్ అధ్యక్షులు లహర్‌చంద్ లోడయా,భరత్ షాలుకూడ ఉన్నారు.

# దేశానికి సొంత అభివృద్ధి మార్గం ఉండాలి



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : భారతదేశం తన అభివృద్ధి మార్గాన్ని తానే నిర్ణయించుకోవాలని, బాహ్య ఒత్తిళ్లకు లోబడకుండా దేశ ప్రయోజనాలే ప్రధానంగా తీసుకోవాలని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ స్పష్టం చేశారు. పెరుగుతున్న ప్రపంచ స్వీయ సంరక్షణ ధోరణులు, విచ్ఛిన్నమవుతున్న అంతర్జాతీయ కూటముల నేపథ్యంలో తన భవిష్యత్తు కోసం స్వంత మార్గాన్ని రూపొందించుకోవాల్సి ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఐఐటీ ఐఎస్ఎం ధన్‌బాద్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రసంగించిన ఆయన 21వ శతాబ్దంలో ఒక దేశ స్వావలంబన దాని సహజ వనరులు, ఇంధన వ్యవస్థలు, సాంకేతిక సామర్థ్యాలపై ఆధారపడుతుందని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థ స్థాపన అప్పటి జాతీయ దూరదృష్టికి నిదర్శనమని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనలోనే, మైనింగ్, భూగర్భ శాస్త్రాల్లో భారత్‌కు కీలక సామర్థ్యాలు పెంపొందించాలి అని భారత జాతీయ కాంగ్రెస్ సూచించిందని ఆయన అన్నారు.

# హస్తినాపురం డివిజన్ విభజన అస్తవ్యస్థం

**-భైరమల్ గూడా డివిజన్ ప్రతిపాదనతో ప్రజా సమస్యలు తలెత్తుతాయి -భైరామల్ గూడా డివిజన్ పరిధిలో హస్తినాపురం ప్రాంతమే ప్రధాన కేంద్రం - ప్రజల చిరునామా మొత్తం హస్తినాపురంతోనే ముడిపడి ఉంది - డివిజన్ మార్పుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ జిహెచ్ఎంసి కమిషనర్‌కు లేఖ అందజేసిన బిజెపి నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ ను ఏ ప్రాతిపదికన విభజించారో అధికారులు ప్రజలకు నివృత్తి చేయాలని, భైరామలగూడ డివిజన్ మరియు హస్తినాపురం డివిజన్ పేర్లను స్థానిక కాలనీల గుర్తింపుకు అనుగుణంగా మార్చవలసిన అవసరం ఉందని హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ అభిప్రాయ వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రజాభిప్రాయం సేకరించి జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

మా స్థానిక కాలనీల ప్రజల అభ్యంతరాలు, సూచనలు, ప్రాంతీయ పరిస్థితులను పరిశీలించిన అనంతరం, ప్రస్తుత భైరామలగూడ డివిజన్ పేరు ఈ ప్రాంతపు నిజమైన భౌగోళిక, సామాజిక, చారిత్రక స్వరూపాలకు ఏమాత్రం కచ్చితంగా లేదని అన్నారు. ప్రధానంగా పేరు మార్పు అవసరానికి ప్రధాన కారణాలు భైరామలగూడ డివిజన్ పరిధిలో హస్తినాపురం ప్రాంతమే ప్రధాన కేంద్రం. ఈ డివిజన్‌లో ఉన్న కాలనీలు హస్తినాపురం కాలనీ,హస్తినాపురం నార్త్,హస్తినాపురం సౌత్,హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్, హస్తినాపురం సెంట్రల్,హస్తినాపురం సిగ్నల్

మొదలైనవి. ఈ ప్రాంత ప్రజల గుర్తింపు, చిరునామా, ప్రాంతీయ గుర్తింపులు మొత్తం "హస్తినాపురం" పేరుతోనే అనుసంధానమై ఉన్నాయి.

"భైరామలగూడ" అనే ప్రాంతం ప్రస్తుత డివిజన్ హద్దులలో పొందుపరచబడలేదు. అందువల్ల డివిజన్‌కి ఆ పేరు ఉండటం ప్రాంతీయ వాస్తవాలకు విరుద్ధం. ప్రస్తుత "హస్తినాపురం డివిజన్" అనే పేరు కూడా అక్కడి కాలనీల ప్రస్తుత గెజిటెడ్ కేటాయింపులకు సరిపోవడం లేదు.

ప్రభుత్వ సేవల సమన్వయం, ప్రజలకు సులభంగా గుర్తించే విధంగా ప్రాంతీయ గుర్తింపులు, భౌగోళిక, విషయాలపై

స్థానిక బీజేపీ విభాగం మరియు కాలనీల ప్రజలు ఈ మార్పును ఏకగ్రీవంగా సమర్థిస్తున్నారు.

ప్రస్తుత డివిజన్ మార్పు పేరును.....

ప్రస్తుత భైరామలగూడ డివిజన్ పేరును "హస్తినాపురం డివిజన్" లేదా "హస్తినాపురం నార్త్ డివిజన్" గా మార్చవలసిందిగా మనవి.

ప్రస్తుత హస్తినాపురం డివిజన్ పేరును, ఆ ప్రాంతానికి అనుగుణంగా "అగ్రికల్చర్ కాలనీ డివిజన్" లేదా "టీచర్స్ కాలనీ డివిజన్" లేదా "హస్తినాపురం సౌత్ డివిజన్" గా మార్చవలసిందిగా ప్రార్థిస్తూ కూలంకషంగా లేఖలో పొందుపరిచారు.

ఈ మార్పులను అధికారిక గెజిట్‌లో మరియు జిహెచ్ఎంసి రికార్డుల్లో నమోదు చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాము.స్థానిక కాలనీ ప్రజల అభిప్రాయాలను, బిజెపి విభాగం సూచనలను గౌరవించి, ఈ పేరు మార్పు చర్యలను త్వరితగతిన చేపడతారని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# హిమాలయ బేబీకేర్ ఎస్ఓఎంఐ ఆధ్వర్యంలో 'హెల్తీ బేబీ కాంటెస్ట్'

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శిశు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు హిమాలయ బేబీకేర్, ఇండియన్ మిడ్‌వైవ్స్ సొసైటీ (ఎస్ఓఎంఐ) సంయుక్తంగా మేడ్చల్ జిల్లా నరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'హెల్తీ బేబీ కాంటెస్ట్' నిర్వహించింది. నవజాత శిశువులు, చిన్నారుల పెరుగుదలతో పాటు తల్లుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలపై వైద్య నిపుణులు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి 65 మందికి పైగా తల్లులు, వారి శిశువులు, 20 మంది గర్భిణులు హాజరయ్యారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభనా భండారి, పీడియాట్రిషన్లు శిశువుల ఎత్తు, బరువు, చురుకుదనం వంటి సూచికలను పరీక్షించి ఫలితాలు ప్రకటించారు. ఈ పోటీలో సమన్వేయ మొదటి స్థానంలో, నియాన్షిక రెండో స్థానంలో, కార్తికేయ మూడో స్థానంలో నిలిచారు. విజేతలకు హిమాలయ బేబీకేర్ ప్రత్యేక గిఫ్ట్ ప్యాక్‌లు అందించగా, ప్రతి శిశువు పాల్గొన్నందుకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌తో పాటు టెడీ బేర్, శాంపిల్ ప్యాక్‌లను అందజేశారు. ఇండియన్ మిడ్‌వైవ్స్ సొసైటీ నిపుణులు తల్లులకు శిశు పోషణ, పరిశుభ్రత, టీకాల ప్రాముఖ్యత, తల్లిపాల ప్రయోజనాలు, ప్రసవానంతర సంరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 1,500 పైగా 'హెల్తీ బేబీ కాంటెస్టులు' నిర్వహించిన హిమాలయ బేబీకేర్, వచ్చే ఏడాది 2,000కు పైగా పోటీలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ స్థాయిలో పిల్లల శ్రేయస్సును పెంపొందించాలన్న తమ నిబద్ధతకు ఇది నిదర్శనమని సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ చక్రవర్తి ఎన్వీ మాట్లాడుతూ ప్రతి శిశువు ఆరోగ్యంగా జీవితం ప్రారంభించేందుకు సహకరించడమే తమ లక్ష్యమని




చెప్పారు. తల్లుల సంరక్షణ ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వాములుగా నిలవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఎస్ఓఎంఐతో భాగస్వామ్యం శిశు అభివృద్ధికి బలమైన ఆధారం అవుతుందని, హెల్తీ బేబీ కాంటెస్ట్‌ల ద్వారా తల్లిదండ్రులకు సరైన జ్ఞానం, నమ్మకాన్ని పెంపొందించడమే తమ ఉద్దేశమని తెలిపారు. శిశువు జీవితంలో మొదటి సంవత్సరాలు అత్యంత కీలకమని, ఆ దశలో శాస్త్రీయమైన సంరక్షణ పద్ధతులు అనుసరించడం ఎంతో అవసరమని చక్రవర్తి అన్నారు.

# విఐకి ప్రతి ఐదుగురిలో ఒకరు 'నిష్క్రియం'

**- ఐఐఫ్‌ఎల్ నివేదికలో షాకింగ్ వివరాలు - ట్రాయ్ డేటా విశ్లేషణ : చందాదారుల సంఖ్య కాగితంపై మాత్రమే - క్రియాశీల వినియోగదారుల బేస్ అత్యల్పం**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతీయ టెలికాం రంగంలో వోడాఫోన్ ఐడియా ఎదుర్కొంటున్న కీలకమైన సమస్యను ఐఐఫీఎల్ క్యాపిటల్ నివేదిక వెల్లడించింది. విఐ కి ఉన్న మొత్తం చందాదారులలో ఐదుగురిలో ఒకరు (20% పైగా) వాస్తవానికి నిష్క్రియంగా ఉన్నారని, ఇది కంపెనీ ప్రకటించిన సంఖ్యలకు, వాస్తవ క్రియాశీల వినియోగదారుల సంఖ్యకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని సూచిస్తోందని నివేదిక పేర్కొంది.

కాగితంపై మాత్రమే 20% సబ్‌స్క్రైబర్లు

ఐఐఫీఎల్ క్యాపిటల్ నివేదిక యొక్క అంతర్లీన నిర్మాణ బలహీనతను హైలైట్ చేసింది. విఐ నివేదించిన చందాదారులు: జూన్–సెప్టెంబర్ త్రైమాసికంలో విఐ 197.2 మిలియన్ల చందాదారులను నివేదించింది. నిజమైన క్రియాశీల వినియోగదారులు: అయితే, ఇతర పారామీటర్లను పరిగణనలోకి తీసుకుంటే, కేవలం 154.7 మిలియన్ల మంది మాత్రమే క్రియాశీల వినియోగదారులు ఉన్నారని ఐఐఫీఎల్ అంచనా వేసింది. 4జి బేస్: ఈ సంఖ్యలోంచి 2 జీ వినియోగదారులను తొలగిస్తే, క్రియాశీల 4%+% చందాదారుల బేస్ మరింత పడిపోయి, విఐ యొక్క అత్యల్ప మరియు పెళుసుగా ఉన్న అధిక–విలువ గల వినియోగదారుల బేస్‌ను బహిర్గతం చేస్తుంది.

అతిపెద్ద బలహీనత: వాయిస్ వినియోగం

వాయిస్ వినియోగం వి ఐ యొక్క బలహీనమైన లింక్‌ను బహిర్గతం చేస్తోంది. ట్రాయ్ యొక్క అక్టోబర్ వినియోగ డేటా ప్రకారం, వి ఐ కస్టమర్లు తమ నెట్‌వర్క్‌తో ఎంత తక్కువగా నిమగ్నమై ఉన్నారో తెలుస్తోంది:భారతదేశం ఇంకా ప్రపంచంలోనే అతిపెద్ద వాయిస్ మార్కెట్‌గా ఉన్నందున, తక్కువ వాయిస్ ఎంగేజ్‌మెంట్ వి ఐ కి కీలకమైన దుర్బలత్వం.

అక్టోబర్‌లో 2.08 మిలియన్ల మంది చందాదారులను కోల్పోయిన వి ఐ

ట్రాయ్ యొక్క అక్టోబర్ నివేదిక ప్రకారం, టెలికాం మార్కెట్ రెండు వ్యతిరేక దిశల్లో పయనించింది: కంపెనీ అక్టోబర్ నెలలో మార్పు రిలయన్స్ జియో 2.7 మిలియన్ల 4%+/5+% యూజర్లను జోడించింది. భారతి ఎయిర్‌టెల్ 2 మిలియన్ల యూజర్లను జోడించింది వోడాఫోన్ ఐడియా 2,083,618 చందాదారులను కోల్పోయింది క్రియాశీల చందాదారుల పరంగా చూస్తే, ఈ వ్యత్యాసం మరింత స్పష్టంగా ఉంది: జియో 3.9 మిలియన్లు, ఎయిర్‌టెల్ 2.8 మిలియన్లు జోడించగా, %ఎఐ% 0.4 మిలియన్ల క్రియాశీల చందాదారులను కోల్పోయింది.

## తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మూసాపేటలోని పంచశీల స్కూల్లో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు న్యూట్రిషన్ గురించి డెంటల్ పై అవగాహన కల్పించి డెంటల్ పరీక్షలు నిర్వహించారు. అమెరికాన్స్ పేరుక నరసింహ, రామకృష్ణ అల్వకొండ ల సహకారంతో డెంటల్ కిట్ ను కూడా విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసి, కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న పుట్టిన గడ్డకు ఏదైనా సేవ చేయాలని, ఈ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అడ్వైజర్ కౌన్సిల్ చైర్మన్ విజయ్ పాల్ రెడ్డి, కో చైర్మన్ మోహన్ రెడ్డి పట్లోళ్ల, అధ్యక్షులు నవీన్ రెడ్డి మలిపెద్ది, సేవా డేస్ కోఆర్డినేటర్ విశ్వ కంది, ఇంటర్నేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ జ్యోతి రెడ్డి దులిపాల, మెంబర్స్ రమా, వనమ్మా, రఘు ఆలుగుబెల్లి, ప్రవీణ్ చింత, వెంకట్ జంబుల, సంతోష్, గంటారామ్, వాణి గడ్డం, డాక్టర్స్ ద్వారకనాథ్ రెడ్డి, డాక్టర్ మధులిక ఆరుట్ల న్యూట్రిషన్, డాక్టర్ రచన రెడ్డి డెంటిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**- దోమల వల్ల ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తమై ఉండాలి**
**- లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :దోమల వలన వివిధ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, డివిజన్ పరిధిలో దోమల సమస్య తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు శుక్రవారం లింగోజిగూడ డివిజన్ వార్డ్ కార్యాలయంలో ఎంటమాలజీ విభాగం ఎస్ ఈ మాధవ్ రెడ్డి , ఏ ఈ మన్నమ్మ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.డివిజన్ పరిధిలోని అనేక కాలనీలలో ప్రజలు దోమల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎంటమాలజీ విభాగానికి కొన్ని ముఖ్య సూచనలు చేశారు. వెంటనే 3 రోజుల పాటు ప్రత్యేక దోమల నిర్మూలన డ్రైవ్ చేపట్టాలి.సరోర్నగర్ చెరువు లో ఉన్న గుర్రపుడేక, చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త,చెదరని తొలగించాలి. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలి.ప్రజలకు దోమల బెడద లేకుండా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు ఇళ్ల పరిసరాలు నిరంతరం శుభ్రంగా ఉంచాలి. నీరు నిల్వ ఉండే పరిస్థితులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంటమాలజీ విభాగం అధికారులు రెండు%–%మూడు రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వయిస్తారు అని తెలిపారు. సరూర్ నగర్ చెరువులో దోమల బెడద లేకుండా డ్రోన్ ద్వారా పిచికారి చేసినట్లు ఎంటమాలజీ ఏ ఈ మనమ్మ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి ఆహ్వానాల వెల్లువ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కు ఆహ్వానాల వెల్లువెత్తాయి. శుక్రవారం నియోజకవర్గం ప్రజలు పలు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్క రిస్తూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పలు ఆహ్వానాలకు విచ్చేసి ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విభజన సమస్యలపై సమీక్ష సమావేశం : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద పేట్ బషీరాబాద్ క్యాంప్ ఆఫీస్‌లో జిహెచ్‌ఎంసి పరిధిలోని 8 వార్డులు, 3 మున్సిపాలిటీల విభజన సమస్యలపై శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జిహెచ్‌ఎంసి పరిధిలోని 8 డివిజన్లు, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల డివిజన్ల విభజన ప్రక్రియను సమీక్షించారు. ప్రజల అభ్యంతరాలను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇచ్చినా, జిహెచ్‌ఎంసి అవసరమైన వివరాలు ప్రజలకు అందించకపోవడం వల్ల పెద్ద ఎత్తున అయోమయం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ల విభజన ప్రక్రియ సక్రమంగా, విధివిధానాలకు అనుగుణంగా జరగలేదన్నారు. పునర్విభజనకు అవసరమైన తాజా డివిజన్ మ్యాప్‌లు ఇప్పటికీ జిహెచ్‌ఎంసి అందించలేదన్నారు. ప్రతి డివిజన్ పరిధిని గుర్తించేందుకు అవసరమైన ఇంటి నంబర్ల వివరాలు ప్రకటించలేదని, జనాభా లెక్కల ప్రకారం ఎన్‌యూమరేషన్ బ్లాక్‌ల వివరాలు వేల్లడించలేదని, పోలింగ్ బూత్‌ల జాబితా కూడా ప్రకటించలేదని అన్నారు. కాలనీ పేర్లు స్పష్టంగా లేకపోవడం వల్ల ప్రజలు తమ డివిజన్ సరిహద్దులను గుర్తించలేకపోతున్నారని అన్నారు. ఈ ముఖ్యమైన వివరాల లేమితో జిహెచ్‌ఎంసి నిర్ణయించిన గడువు లోపల ప్రజలు ఎలా అభ్యంతరాలు సమర్పించగలరని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా జిహెచ్‌ఎంసి వెంటనే డివిజన్ మ్యాప్‌లు, కాలనీ జాబితాలు, ఇంటి నంబర్ వివరాలు, పోలింగ్ బూత్ సమాచారం, ఎన్‌యూమరేషన్ బ్లాక్ డేటా అన్నివాటినీ పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కూడా ఈ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సంబంధిత జిహెచ్‌ఎంసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

# మద్యం దుకాణం తరలించాలని సంతకాల సేకరణ

## స్వతంత్రంగా ముందుకు వస్తున్న రహ్మత్‌నగర్ ప్రజలు



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. రహ్మత్‌నగర్ చౌరస్తలో గల మద్యం దుకాణం అక్కడ నుండి తరలించాలని స్థానికులు చేపడుతున్న సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఉద్యమకారుడు గడ్డం శ్రీధర్ ఆద్వర్యంలో గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న అలాగే శుక్రవారం బిలాల్ మజ్జిద్ వద్ద చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు స్వతంత్రంగా పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయం లాంటి గ్రంధాలయమును ఆనుకొని వైన్స్ ఉండటంతో పాఠకులతో పాటు లైబ్రరీని నమ్ముకొని తమ విద్యను కొనసాగిస్తున్న యువకులు నిత్యం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రంధాలయం గోడకు మద్యం ప్రియులు మూత్ర విసర్జన చేయడంతో తీవ్ర దుర్గంధం వ్యాపించి అటుప్రక్క వెళ్లాలంటనే పాఠకులు జంకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకో ప్రక్క వైన్స్ ఉన్న రోడ్డు చిన్నదిగా అదికూడా మూలమలుపు కావడంతో నిత్యం ట్రాఫిక్ జాం ముఖ్యంగా సాయంత్రం అయిదంటే మందుబాబులు రోడ్డుపై తమ వాహనాలు పార్క్ చేసి ప్రశ్నించిన వారితో గొడవలకు దిగడం ఇక్కడ నిత్యకృత్యం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాము, రానున్న లైసెన్స్ సమయంలో అక్కడ వైన్స్ ఏర్పాటుకు అనుమతించమని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి తిరిగి అక్కడే మద్యం షాపు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటో మాకు అర్ధం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రహ్మత్‌నగర్ డివిజన్ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు కల్గిస్తున్న ఈ వైన్స్‌ను ఇక్కడ నుండి తరలించేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులను కలిసి చౌరస్తా నుండి వైన్స్ తరలింపును కోరుతూ వినతి పత్రం అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యండి. సమియూద్దీన్, మహ్మద్ ఫసి అహ్మద్, ఖాజ, సయ్యద్ అల్తాఫ్, జైహింద్ యాదవ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం

## త్వరలో కొత్త ఫ్లైఓవర్ నిర్మాణం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మియాపూర్ ప్రాంతంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషించిన ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ “శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్ చౌరస్తా వరకు నూతన ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.అల్విన్ ఎక్స్ రోడ్ సమీపంలో భారీగా ట్రాఫిక్ ఏర్పడడంతో, కొండాపూర్ వైపు నుండి వచ్చే వాహనాలను తాత్కాలికంగా మదీనగూడ యూ–టర్న్ వద్దకు మళ్లించారు. సుమారు 300 మీటర్ల దూరం వరకు మార్గం మార్పు చేసి, మియాపూర్ వైపుకు ఉండే రైట్ టర్న్‌ను మూసివేశారు. దీంతో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఫ్రీ లెఫ్ట్ టర్న్‌ను అందుబాటులో ఉంచారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సవ్యంగా సాగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ శాఖ అధికారులు డీఈ శ్రీదేవి, ఏఈ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# అవార్డు!!



ప్రముఖ గాయని సౌభాగ్య లక్ష్మి కి గ్లోబల్ పీస్ అవార్డు వచ్చింది. గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ యోగ ఎ డ్యూకేషనల్ అకాడమీ –మల్లెపూల వెంకట రమణ ఈ వేడుకను త్యాగరాయ గానసభలో నిర్వహించారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎం.ఆర్.ఈ.ఐ.ఎస్.ముషీరాబాద్ గర్ల్స్–1 స్కూల్,బాగ్‌లింగంపల్లి విద్యార్థులకు గురువారం రాత్రి ఫుడ్ పాయిజన్ సంఘటన జరిగిన నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి,ప్రత్యేకంగా జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఇలియాస్ అహ్మద్‌తోకల్సి కింగ్‌కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని,నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా విద్యార్థుల ఆరోగ్యస్థితిగతులు,అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్‌లను,అదనపు డి.ఎం.హెచ్.ఓ.అడిగి తెలుసుకున్నారు. అందుకు అదనపు డి.ఎం.హెచ్.ఓ. విద్యార్థులందరు క్షేమంగానే ఉన్నారని,వారికి ఏలాంటి ప్రమాదకర పరిస్థితిలేదని జిల్లా అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఫుట్ పాయిజన్‌తో కింగ్ కోఠి ఆసుపత్రిలో 16 మంది,నిలోఫర్ ఆసుపత్రిలో ఏడుగురు మంది విద్యార్థులు చికిత్స అనంతరం క్షేమంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆసుపత్రి వైద్యులకు,అధికారులకు విద్యార్థులు పూర్తి స్థాయిలో త్వరగా కోలుకునేవరకు నిరంతరం పర్యవేక్షణ,సమగ్రమైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. పాఠశాల పరిధిలో ఆహార నాణ్యత,పరిశుభ్రత,పారిశుధ్యం,వంటశాల శుభ్రత,పాఠశాల నిర్వహణ పూర్తి స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు.



ఈ ఘటనకు కారణమైన అంశాలపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి సుల్తాన్‌బజార్,ఇసామియాబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య బృందాలు స్క్రీనింగ్,ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.

# అలరించిన రామ్ గానామృతం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : స్వరలహరి సంస్థ నిర్వాహకులు అమెరికా వాస్తవ్యులు రామ్ దూర్వాసుల గురువారం సాయంత్రం అల్లాయిడ్ ఆడిటోరియం లో సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం ,ఘంటసాల పాడిన పాటలు ఆలపించి ప్రేక్షకులను ఉర్రోతలూగించారు.అలనాటి తెలుగు సాహిత్యం ఎంతో గొప్పదని కొనియాడారు.తాను విదేశాలలో ఉన్నప్పటికీ తెలుగు భాష పై ఉన్న మక్కువతో భారత దేశం వచ్చినప్పుడల్లా సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తూ .. ఉంటానని తెలిపారు . కార్యక్రమంలో రేవతి, శ్రీదేవి, శారదా సాయి పాల్గొన్నారు.




సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఇంటర్ విద్యను గాడిలో పెట్టిన రేవంత్ సర్కార్

● గత బీఆర్ఎస్ సర్కారు ఇంటర్ విద్యను గాలికొదిలేసింది ● పదేండ్లలో విదిల్చింది 62 లక్షలే.. ఈ ఒక్క ఏడాదే 56 కోట్లు ● 15 ఏండ్ల తర్వాత 1300 మంది లెక్చరర్ల నియామకాలు ● ఇంటర్ జేఏసీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గత పాలకుల నిర్లక్ష్యంతో కునారిల్లిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు రేవంత్ రెడ్డి సర్కారు ఊపిరి పోస్తోందని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్ డాక్టర్ పి.మధుసూధన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ హయాంలో ఇంటర్ విద్యను పూర్తిగా గాలికొదిలేయగా.. ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతగా భుజాన వేసుకుందని చెప్పారు. శుక్రవారం నాంపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు పదేండ్ల కాలంలో గత ప్రభుత్వం కాలేజీల నిర్వహణకు నిధులు ఇవ్వకుండా చేతులెత్తేసిందన్నారు. పదేండ్లలో కేవలం రూ. 2 కోట్లు మంజూరు చేసినా.. అందులో ఖర్చు చేసింది రూ. 62 లక్షలు మాత్రమేనని లెక్కలతో సహా వివరించారు. దీంతో జాతీయ పండుగలు జరపాలన్నా ప్రిన్సిపాల్స్ అప్పులు చేయాల్సి వచ్చేదని ఎద్దేవా చేశారు. కానీ, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, కాలేజీల రూపురేఖలు మార్చేందుకు రూ. 56.16 కోట్లు మంజూరు చేసి మరమ్మతులు చేయించిందని తెలిపారు.గతంలో సున్నం కూడా వేయలేని దుస్థితి నుంచి.. ఇప్పుడు ప్రతి నెలా విద్యార్థుల సంఖ్యను బట్టి రూ. 8 వేల నుంచి రూ. 20 వేల వరకు మెయింటెనెన్స్ గ్రాంట్లు ఇచ్చే స్థాయికి ఎదిగామని చెప్పారు. ల్యాబ్‌లకు రూ. 25 వేలు, స్పోర్ట్స్ మెటీరియల్‌కు రూ. 10 వేల చొప్పున నిధులు ఇస్తూ కార్పొరేట్ కాలేజీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా గత 15 ఏండ్లుగా నియామకాల ఊసే లేకపోగా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా 1300 మంది రెగ్యులర్ లెక్చరర్లను, మరో 1000 మంది గెస్ట్ లెక్చరర్లను నియమించి విద్యా బోధనకు ఢోకా లేకుండా చేసిందన్నారు. హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్, గూగుల్ మ్యాప్స్ ద్వారా పరీక్ష కేంద్రాల గుర్తింపు వంటివి విప్లవాత్మక మార్పులన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత బస్సు, యూనిఫామ్స్ ఇవ్వడంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఇంటర్ విద్యాజేఏసీ నాయకులు రవీందర్ రెడ్డి, బలరామ్? జాదవ్, లక్ష్మణ్ రావు, కవిత ,ఆంజనేయులు, శ్రీనివాస్, కే.రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో బృందావన్ కాలనీలో భూలక్ష్మమ్మ అమ్మవారిని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దర్శించుకొని, కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి స్ట్రీట్ లైట్, షీల్డ్ లిఫ్టింగ్ ట్రీ కటింగ్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని కార్పొరేటర్ కి తెలిపారు. కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులకు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు నరసింహ, వీరేష్, రామ్మోహన్, హనుమంతరావు, మీనా, రమా, సత్యనారాయణ, ఆనంద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించాలి : ఏ. దేవసేన ఐఏఎస్

హైదరాబాద్, డిసెంబర్ 12, 2025:తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు అధ్యాపకులకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించడంలో 'ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా' కీలక పాత్ర పోషించాలని ఐఏఎస్ అధికారిణి శ్రీమతి ఏ. శ్రీ దేవసేన పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె ఈఎస్‌సీఐ క్యాంపస్‌ను సందర్శించి, సంస్థ పనితీరును, వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.'ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా)'కు చెందిన ప్రముఖ సంస్థగా పేరొందిన ఈ ఎస్సీఐ ని సందర్శించిన సందర్భంగా.. సంస్థ డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఈఎస్సీఐ చేపడుతున్న జాతీయ స్థాయి సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, ప్రొఫెషనల్ స్కిల్ డెవలప్‌మెంట్, మరియు పరిశోధనాధారిత కన్సల్టింగ్ సేవలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరణ ఇచ్చారు.ఈఎస్‌సీఐ నాయకత్వ బృందంతో జరిగిన చర్చలో శ్రీమతి దేవసేన కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లోని విద్యార్థులు, సిబ్బందికి %జుూజ×%లో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయాలన్నారు. వారి కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను రూపొందించడం ద్వారా, విద్యార్థులు ఇక్కడి నైపుణ్యాభివృద్ధి వాతావరణాన్ని వినియోగించుకునేలా చూడాలని ఆమె దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆమె క్యాంపస్‌లోని అత్యాధునిక



ప్రయోగశాలలు , డిజిటల్ తరగతి గదులు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం, పరిశ్రమలు విద్యాసంస్థల మధ్య వారధిలా నిలుస్తూ.. నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దడంలో ఈఎస్సీఐ చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె కొనియాడారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో ఈఎస్సీఐ విభాగాధిపతులు, పరిపాలన మరియు ఆర్థిక విభాగాల కీలక అధికారులు పాల్గొని, తమ విభాగాల పురోగతిని వివరించారు.

# ఘనంగా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కసాల మోహినిష్ రాజ్ కన్నె స్వామి వారి తల్లిదండ్రులు ఆశీస్సులతో గార్డెనియా టవర్స్ లో శుక్రవారం నాగ చంద్ర కోటేశ్వర శర్మ, శ్రీను గురు స్వామి పౌరోహిత్యంలో శ్రీశ్రీశ్రీ నంద్యాల మోహన గురు స్వామి సారథ్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. బొలిశెట్టి దుర్గారావు ఆహ్వానం మేరకు ఈ పడిపూజ మహోత్సవంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, రఘురాం రెడ్డి, పాండు రంగా, గురు స్వామి, దుర్గారావు స్వామి, కసాల అనిల్ గౌడ్, గార ప్రసాద్ రావు, మాధవ్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్‌లో శేష వికాసం సర్వ విజ్ఞాన చరిత్ర గ్రంథం ఆవిష్కరణ

● కవిత్వం సమాజాన్ని మారుస్తుంది - పుస్తకం విజ్ఞానాన్ని అందిస్తుంది ● శేష వికాసం గ్రంథ రచయిత మత్తిరుమాల వేంకట శేషాచార్య
● పాములు - దేవుళ్లకు అనుబంధాలను నివృత్తి చేసిన మత్తిరుమాల శేష వికాసం ● స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గ దేవాలయ కళ్యాణ మండపంలో శేష వికాసం సర్వ విజ్ఞాన చరిత్ర గ్రంథ ఆవిష్కరణ సభ చిత్తజల్లు సుబ్రహ్మణ్య శ్రీనివాస్ వింధ్యారాణి దంపతుల ఆధ్వర్యంలో జరచరిగింది. శేష వికాసం గ్రంథ రచయిత శ్రీ మాన్ మత్తితిరుమాల వెంకట శేష చార్య శేష వికాసం గ్రంథాన్ని బ్రహ్మ శ్రీ చల్లా కృష్ణమూర్తి కి అంకితం చేశారు. శేష వికాసం గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సర్ప విజ్ఞాన చరిత్రతో పాటు సనాతన ధర్మంలో సర్పాలకు, దేవుళ్లకు ఉన్న అనుబంధం గురించి క్షుణ్ణంగా పరిశోధించి గ్రంథము ద్వారా ప్రజలకు తెలియజేశారు. గ్రంథ రచియిత మత్తిమరుల వెంకటశేషాచార్య మాట్లాడుతూ సర్పాలు, దేవుళ్లకు ఉన్న అనుబంధాలను శోధించి, పరిశీలించి ఈ విషయాలను సమాజానికి అందించాలన్న సంకల్పంతో గ్రంథాన్ని రూపొం దించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రంథ రచయిత మత్తిరుమాల వెంకటశేషా చార్యులు వృత్తి రీత్యా లెక్షరర్‌గా పని చేసి రిటైర్డ్ అయిన అనంతరం సమాజానికి తన వంతు సేవలు అందించాలన్న సంకల్పంతో రెండు పుస్తకాలను రచించడం హర్షణీయమన్నారు. మొదటిది స్వప్నావళి, రె ండవది శేష వికాసం రెండు పుస్తకాలు సమాజానికి మంచి సందేశాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. సమాజానికి విజ్ఞానాన్ని అందిం చాలనే ముఖ్య ఉద్దేశ్యంతో చాలా మంది రచయితలు వివిధ అంశాలపై క్షుణ్ణంగా పరిశో ,దించి పుస్తకాల ద్వారా ప్రజ లకు తెలియపరుసూ ఉంటా రని తెలిపారు. అనంత ˊరం గ్రంథ రచయిత మత్తిరు మాల వెంకట శేషాచార్యులు దంపతులను సంజయ్‌కుమార్ సన్మానించారు. గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన సంజయ్‌కుమార్‌ను గ్రంథ రచయిత మత్తిరుమాల సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపిడిఓ రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుత్తా నరేందర్‌రెడ్డి, గ్రంథావిష్కర్త శలాక రఘునాథశర్మ, విశిష్ట అతిధి వెలదండ నిత్యానందరావు, ప్రత్యేక అతిధి కొలిశెట్టి సంజయ్‌కుమార్, సభాధ్యక్షులు ఎస్‌టివి రాజగోపాలచారి, గ్రంథ సమీక్ష డా. అద్దంకి శ్రీనివాస్, గౌరవ అతిధి సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రత్యేక అతిధి లక్కరాజు ప్రశాంత్‌కుమార్, నిర్వాహకులు క్రియేటివ్ డైరెక్టర్ యు5ఎ ఇండియా చిత్తజల్లు సుబ్రహ్మణ్య శ్రీనివాస్, యు5ఎ ఇండియా మేనేజర్ చిత్తజల్లు వింధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నగర ట్రాఫిక్ డి.సి.పి.-1 రాహుల్ హెగ్డే....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి.జోయల్ డేవీస్‌ల పర్యవేక్షణలో ట్రాఫిక్ డి.సి.పి.-1 రాహుల్ హెగ్డే,అదనపు డి.సి.పి. ట్రాఫిక్-1 సి. వేణుగోపాల్‌రెడ్డిల సమన్వయంతో గురువారం బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏయిర్ ఫోర్స్ స్టేషన్ సిగ్నల్ అండ్ బోయిన్‌పల్లి జంక్షన్‌వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్వేజన ఫౌండేషన్,డా. గురవారెడ్డి, ఎం.డి.కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ నేతృత్వంలో,వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా,నగరంలోని అన్ని ట్రాఫిక్ జంక్షన్లలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడానికి ,ప్రమాదకర అలవాట్లను తగ్గించడానికి నిర్వహించడం జరిగిందని ట్రాఫిక్ డి.సి.పి. తెలిపారు. ఈ సందర్భంగా ఏయిర్ ఫోర్స్ స్టేషన్ అధికారులుకల్సి యమధర్మారాజు వేషాధారణలో కళాకారుడిద్వారా ట్రాఫిక్ రోడ్డు భద్రత ప్రత్యేక అవగాహన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఇంటరాక్టివ్ కార్యక్రమంద్వారా పౌరులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ధారణ,స్టాప్‌లైన్‌క్రమ పాట వంటి ముఖ్య అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ట్రాఫిక్ -1 ఏ.సి.పి. జి. శంకర్‌రాజు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. జానకిరాములు,ఎస్.ఐ.లు ఎస్. శివరా, ఏ. అశోక్‌రెడ్డి,బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది,ఏయిర్ ఫోర్స్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే సిఎంకు ప్రత్యేక అభిమానం

● అధిక నిధులు తెచ్చి ఎల్బీనగర్‌ను అభివృద్ధి చేశాం ● వనస్థలిపురంలో కార్పోరేటర్ రాగులతో కలిసి పర్యటించిన మధు యాష్కి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా నిధులు కెటాయిస్తు నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి వనస్థలిపురంలో మధు యాష్కి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌నగర్ కాలనీలో 23 లక్షల రూపాయల నిదులతో చేపట్టనున్న యోగా షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం కాలనీలోని కనకదుర్గ దేవాలయం వద్ద నిర్మించిన సిసి రోడ్డును కార్పోరేటర్ రాగుల, నేలపాటి రామారావు, కాలనీ వాసులతో కలిసి యాష్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎల్బీనగర్ మీద ప్రత్యేక శ్రద్ధ ఉందని అందువల్లనే ఎల్బీనగర్‌కు అత్యధిక నిధులు అడగగానే మంజూరు చేయిస్తున్నారన్నారు. అభివృద్ధి పేరిట పార్టీలు మారి పదవులు పొంది, భూములు కబ్జా పెట్టి, వేల కోట్ల రూపాయలు సంపాదించిన వారికి ఎన్నికల్లో తగిన బుద్దిచెప్పాలని కాలనీ వాసులను కోరారు. కార్పోరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో డివిజన్‌కు నిధులు ఇవ్వకుండా కేవలం కార్పోరేటర్లకు లాప్‌టాప్‌లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, కానీ ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధికి నిధులు అందజేస్తుందన్నారు. హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు మాట్లాడుతూ అడగగాన యోగా షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మధు యాష్కికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత్‌నగర్ కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అద్యక్షులు మకుటం సదాశివుడు, కర్మన్‌ఘాట్ దేవాలయం డైరెక్టర్ కంచర్ల కవిత, యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్‌రెడ్డి, సాయికిరణ్, కాలనీ పెద్దలు గుర్రం గోపాలరెడ్డి, యుగందర్‌రెడ్డి, సంరెడ్డి భుజంగరెడ్డి, పిన్నింటి పద్మారెడ్డి, కాలనీ నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్, బూడిద నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

● భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు ● పారిశుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన సతీష్‌గౌడ్
● ఎమ్మెల్యే దేవిరెడ్డి,, రామ్మోహన్‌గౌడ్ లను కలిసి ఆశీస్సులు అందుకున్న సతీష్‌కుమార్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు బిఎన్‌రెడ్డినగర్‌లోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సతీష్‌కుమార్‌గౌడ్ పారిశుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న సతీష్‌కుమార్‌గౌడ్ ను వేద పండితులు ఆశీర్వదించారు. దేవాలయ కమిటి సభ్యులు సతీష్‌గౌడ్‌ను శాలువాలతో ఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎల్బీనగర్ కంటెస్ట్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ లను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి సతీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సతీష్‌గౌడ్ శివ గురు స్వామి శిష్యులు బాణాసంచాల కాల్చి భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విశేషంగా అభిమానులు, పార్టీ శ్రేణులు తరలిరావడంతో ముద్దగౌని నివాస పరిసర ప్రాంతమంతా కోలాహాలంగా మారింది. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం సభ్యులు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సతీష్‌కుమార్‌గౌడ్‌ను శుభాకాంక్షలతో ముంచెత్తారు.

# కవిత్వం సమాజాన్ని మారుస్తుంది



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌కవిత్వం వలన ప్రయోజనమేముంటుంది అని ప్రశ్నించే వారు చాలా మంది ఈలోకంలో ఉన్నారు. కానీ కవిత్వం సమాజాన్ని మారుస్తుంది. వేయిమందిలో ఒక్కరిలోనైనా మార్పుతీసుకురాగల శక్తివంతమైన పాత్రను కవిత్వం పోషిస్తున్నదని, ఈ ఆధునిక యుగంలో జరిగిన అనేక సంఘటనల ద్వారా తెలుస్తున్నదని సాహితీవేత్త డా. వై. రామకృష్ణారావు ఉద్ఘాటించారు. ఈనెల 11వ తేదీ గురువారం హైదరాబాద్ మోహన్‌నగర్‌లోని కొసరాజు ఆర్ది అండ్ జాహ్నవి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ కొసరాజు సామ్రాజ్యం సంపాదకత్వంలో అంతా అవినీతిమయం - అంతం చేయాలి మనమిక అనే అంశంపై ప్రచురించిన చిగురింపులేని వర్షం కవితా సంకలనం ఆవిష్కరణ సభకు వారు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. సభాధ్యత వహించిన నేటి నిజం సంపాదకులు బైస దేవదాసు ప్రసంగిస్తు అవినీతి అనేది అన్నింట్లో ఉన్నదని, ముఖ్యంగా ఆసుపత్రులలో జరిగే అవినీతి వలన ఎందరో రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కవితా సంకలనంలోని కవితలు తప్పకుండా ప్రజల్లో మార్పును తీసుకువస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. సభా ప్రారంభకులు సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ సుధూర ప్రాంతాల నుండి కవులు బహుమతి తీసుకోవడానికి రావడం విశేషమని, వారికి కవిత్వం మీదున్నటువంటి ఆసక్తి ఎటువంటిదో అన్న విషయం దీని ద్వారా తెలుసున్నదన్నారు. సంపాదకత్వం వహించిన కొసరాజు సామ్రాజ్యం మాట్లాడుతూ ఇప్పటిదాకా తాను వివిధ అంశాల మీద నాలుగు కవితా సంకలనాలని ప్రచురించారనని, వీటిలో ఉన్నటువంటి కవితలన్ని కూడా తనకెంతో మనశ్శాంతిని ప్రసాదించాయని తెలిపారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన డా. వంశీ రామరాజు నిర్వాహకులను, బహుమతి విజేతలను అభినందించారు. ఈ కవితల పోటీలు విజేతలైన మౌనశ్రీ మల్లిక్ (హైదరాబాద్ ), నల్లు రమేష్ (పోలిరెడ్డి పాలెం ), సంఘమిత్ర (విశాఖ పట్నం ), తాండ్ర చిరంజీవి (వరంగల్ ), రాధాక్రిష్ణ కర్రి, (విజయవాడ ), మహుమతులు స్వీకరించగా కవులు, కవయిత్రులు పిన్నింటి అండాళ్ళు, మొక్కెర బలరాం, ఆచంట అంజని, పరిమి వెంకట సత్యమూర్తి, ఆచంట సుధాకర్, కందూరి కాశీవిశ్వేవ్వరరావు, ఎన్వీ రఘువీర్ ప్రతాప్, గూడూరి విజయలక్ష్మి, మల్లాది విజయలక్ష్మి, గడ్డం సులోచన, అన్నపూర్ణ పేరి తదితరులు కవితా సంకలనాలను వదికపైన అతిధుల ద్వారా స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని కవి, రచయిత పెద్దూరి వెంకటదాసు నిర్వహించగా కొసరాజు రాజేంద్రప్రసాద్ అతిధి సత్కారం కావించారు. రంగస్థల నటులు మల్లాది వెంకటరమణ కార్యక్రమానికి తమ సహకారాన్ని అందించారు.



# పంచకర్మలం ఏకమవుదాం

విశ్వ బ్రాహ్మణ సంఘాలు ఒక్కటవ్వాలి
మనమెంతో మన కంత వాటా దక్కించుకుందాం
అమరుడు ఈశ్వరాచారి కుటుంబానికి కోటి నష్ట పరిహారం
అందజేయాలి మీడియా సమావేశంలో అఖిల భారత
విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం విశ్వకర్మ నాయకులతో కలిసి శుక్రవారం స్వర్గీయ ఈశ్వరాచారి కి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో 42 శాతం డిక్లరేషన్ బిసి లకు రిజర్వేషన్ కల్పిస్థామని ప్రకటించింది కానీ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో 42 శాతం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం విశ్వకర్మ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి ప్రాణత్యాగం చేస్తే, బిసిల రిజర్వేషన్ల సాధన కోసం విశ్వకర్మ ముద్దుబిడ్డ ఈశ్వరాచారి ప్రాణత్యాగం చేసుకున్నారని వాపోయారని జగన్నాదం వాపోయారు. బిసిలలో కూడా ఆర్దిక, రాజకీయ, సమాజిక రంగాలలో వెనుకబడ్డ మనం హక్కుల సాధన కోసం ఏకం కావాలని, మంచి సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషించిన విశ్వకర్మలం మనమెంతో మనకంత వాటా అనే నినాదంతో ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారు. ప్రాణత్యాగం చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ని పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో స్వర్ణకారం సంఘం అధ్యక్షులు రాఘవాచారి, కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి, కుల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌సమాజ హితం కోరుతు నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు సిద్దార్ద్ పొల్కం, దినేష్ లను ఎమ్మెల్యే అభినందించి సేవా సమితి కార్యక్రమాలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.

# 2025 భారతీయ టాప్ సినిమాలు సీరీస్‌ల జాబితా విడుదల చేసిన ఐఎండిబి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా నెలకు 250 మిలియన్లకు పైగా సందర్శకుల పేజ్‌వ్యూల ఆధారంగా 2025లో అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ సినిమాలు మరియు సీరీస్‌లను 'ఐఎండిబి' ప్రకటించింది. ప్రతి సంవత్సరం విడుదల చేసే ఈ జాబితా ప్రపంచ ప్రేక్షకుల అభిరుచుల్ని ప్రతిబింబిస్తూ పరిశ్రమలో ప్రామాణిక సూచికగా భావించబడుతుంది. ఈ ర్యాంకింగ్స్‌కు వినియోగదారుల అసలైన పేజ్‌వ్యూలే ప్రధాన ఆధారం కావడం విశేషం. సినిమాల విభాగంలో సైయ్యారా అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రంగా మొదటి స్థానంలో నిలిచింది. మహావతార్ నరసింహ, ఛావా, కాంతారా: ఎ లెజెండ్%-%ఛాప్టర్ 1, కూలీ, డ్రాగన్, సితారే జమీన్ పర్, దేవా, రెయిడ్ 2, లోక ఛాప్టర్ 1: చంద్ర తరువాతి స్థానాల్లో నిలిచాయి. ఈసారి యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ టాప్ జాబితాలో చేరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హిందీ ఐదు, తమిళ రెండు, కన్నడ మలయాళం చెరో ఒకటి సినిమాలు జాబితాలో ఉండటం భాషా వైవిధ్యాన్ని స్పష్టంగా చూపించింది. సీరీస్ విభాగంలో ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్ అగ్రస్థానంలో నిలిచింది. బ్లాక్ వారెంట్, పాతాళ్ లోక్ సీజన్ 2, పంచాయత్ సీజన్ 4, మండల మర్డర్స్, ఖాఫ్, స్పెషల్ ఓపిఎస్ సీజన్ 2, ఖాకీ: ది బెంగాల్ చాప్టర్, ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్




3, క్రిమినల్ జస్టిస్: ఎ ఫ్యామిలీ మ్యాటర్ తదుపరి స్థానాలు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో ఏడు క్రైమ్ థ్రిల్లర్లు ఉండటం ఈ జానర్‌కు పెరిగిన ఆదరణను సూచిస్తుంది. అలాగే, కొత్త సీజన్లు మరియు ఫ్రాంచైజ్ కొనసాగింపులే అధికంగా నిలవడం కూడా ప్రత్యేకత. ఈ జాబితాపై స్పందించిన ఐఎండిబి ఇండియా హెడ్ యామిని పటోడియా భారతీయ కథనాల నూతనత్వాన్ని, ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకునే శక్తిని ప్రశంసించారు. సైయ్యారా విజయంపై వైఆర్‌ఎఫ్ సీఈఓ అక్షయ్ విధానీ గర్వాన్ని వ్యక్తం చేస్తూ ప్రేక్షకులు ఇచ్చిన ప్రేమే ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక స్థానానికి తీసుకెళ్లిందని అన్నారు. టాప్ ర్యాంక్ సాధించిన సీరీస్ దర్శకుడు ఆర్యన్ ఖాన్ వీక్షకుల స్పందనే తమ ప్రయోగాత్మక కథనానికి బలం ఇచ్చినట్లు పేర్కొన్నారు. మొత్తంగా చూస్తే 2025లో భారతీయ కంటెంట్ ప్రపంచస్థాయి వేగంతో ముందుకు సాగుతున్నట్లు ఈ ఐఎండిబి ర్యాంకింగ్స్ స్పష్టంచేశాయి. భిన్న భాషలు, భిన్న జానర్లను ఆవిష్కరించిన ఈ జాబితా భారతీయ సినీ%-%డిజిటల్ రంగం విస్తృత ప్రభావాన్ని చూపించింది. ప్రేక్షకుల రుచులు మారుతున్నదీ, క్రైమ్ థ్రిల్లర్‌లు మరియు భావోద్వేగ ప్రధాన కథనాలకు పెరుగుతున్న ఆదరణదీ ఈ సంవత్సర ర్యాంకింగ్స్‌లో స్పష్టంగా కనిపించింది.

# సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని ట్రాన్స్‌జెండర్లకు హితవు పలికిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ బలవంతంగా డబ్బు వసూళ్లకు పాల్పడితే ఇకనుంచి చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లను హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగాఉండి,ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని ట్రాన్స్‌జెండర్లకు నగర పోలీస్ కమీషనర్ హితవు పలికారు. నగరంలోగల అమీర్‌పేట్‌లోని సెంటర్ ఫర్ ఏకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) ఆడిటోరియంలో 250 మంది ట్రాన్స్‌జెండర్లతో నగర పోలీసులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సి.ఐ.డి.,మహిళా భద్రతా విభాగం అదనపు డి.జి.పి. చారు సిన్హాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నేరుగా ట్రాన్స్‌జెండర్లతో మాట్లాడి,వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లమధ్య గ్రూపు తగాదాలు,ఆధిపత్యపోరు తరచుగా శాంతిభద్రతల సమస్యలకు,ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయని ఆయన ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ మధ్య ట్రాన్స్‌జెండర్లపై ప్రజలనుం చికూడా అధికంగా ఫిర్యాదు వస్తున్నాయని,శుభ కార్యాల పేరుతో ఇళ్లపై యాజమానులను వేధించడం సరికాదని,ఇలాంటి బలవంతపు వసూళ్లను ఏట్టి పరిస్థితుల్లోను సహించేదిలేదన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఏంతటివారైనా కటకటాల వెనక్కి పంపిస్తామని ఆయన హెచ్చరించారు. మీపైన నమోదు అయిన కేసులు మీ భవిష్యత్తును నాశనం చేస్తాయని,అమాయక ప్రజలను ఇబ్బంది పెడితే జైలు శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని త్వరలోనే ఒక సమగ్రమైన పాలసీని ప్రభుత్వం తీసుకువస్తున్నట్లు ఆయన చెప్పారు.

సి.ఐ.డి. మహిళా భద్రతా విభాగ అదనపు డి.జి.పి. చారు సిన్హా మాట్లాడుతూ పోలీసు శాఖ ఏల్లప్పుడు ట్రాన్స్‌జెండర్లకు అండగా ఉంటుందని," ప్రైడ్ ప్లేస్" తో ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికే మహిళా భద్రత విభాగంలో ప్రైడ్ ప్లేస్ అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఏలాంటి సమస్యలు ఉన్నా ఏవరైనా వేధించిన నిరభ్యంతరంగా ఈ వింగ్‌ను ఆశ్రయించవచ్చని,ట్రాన్స్‌జెండర్ల సమస్యలను వినడానికి,పరిష్కరించడానికి మహిళా భద్రత విభాగం సిద్ధంగా ఉందన్నారు. చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉండి,సమాజంలో హుందాగా జీవించాలని ఆమె సూచించారు. హైదరాబాద్ జిల్లా ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ రాజేందర్ ప్రసంగిస్తూ తెలంగాణలో సుమారు 50వేల మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని,ప్రభుత్వం సంక్షేమ పథకాలు,రిజర్వేషన్లు పొందాలంటే,ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన గుర్తింపు కార్డులు తప్పక తీసుకోవాలని ఆయన సూచించారు. ట్రాన్స్‌జెండర్లకు కార్పొరేట్ రంగంలోకూడ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ సి.పి. తఫ్సీర్ ఇక్బాల్, నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్,వెస్ట్ జోన్ డి.సి.పి. చింతమనేని శ్రీనివాస్,మహిళా భద్రతా విభాగ డి.సి.పి. లావణ్య నాయక్ జాదవ్,సైబరాబాద్ డి.సి.పి. సృజనతోపాటు ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొందుర్గు మండలంలో ఉప సర్పంచులు వీరే...

కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12): గురువారం నిర్వహించిన ఎన్నికల్లో సర్పంచులు గెలుపొందిన అనంతరం ఉప సర్పంచులను ఆయా గ్రామాల్లో ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు. మండల పరిధిలోని ఆగిర్యాల ఉప సర్పంచ్‌గా బడికెల మహేశ్, అయోధ్యాపూర్ ఉప సర్పంచ్‌గా సలావత్ బుజ్జి, భైరంపల్లి ఉప సర్పంచ్‌గా కుంటోళ్ల నరేష్, చిన్న ఎల్కిచర్ల ఉప సర్పంచ్‌గా చక్కని మహేశ్, గంగన్నగూడ ఉప సర్పంచ్‌గా పల్లె హనుమంత్, కొందుర్గు ఉప సర్పంచ్‌గా చిప్ప చంద్రశేఖర్, లాలాపేట్ ఉప సర్పంచ్‌గా గంగాపురం రవిచందర్ రెడ్డి, మహాదేవ్‌పూర్ ఉప సర్పంచ్‌గా గోపిగడ్డ బాల్‌రాజ్, ముట్పూర్ ఉప సర్పంచ్‌గా మామిడిపల్లి సరిత, పర్వతాపూర్ ఉప సర్పంచ్‌గా ఎం దామోదర్‌రెడ్డి, పులుసుమామిడి ఉప సర్పంచ్‌గా ఎండి గౌస్, రేగడిచిల్కమర్రి ఉప సర్పంచ్‌గా జమాల్‌పూర్ నరేందర్, శ్రీరంగాపూర్ ఉప సర్పంచ్‌గా సయ్యద్ ముస్తాఫా, తంగళ్లపల్లి ఉప సర్పంచ్‌గా దివిటి రాము, ఉమ్మెంత్యాల ఉప సర్పంచ్‌గా పి లక్ష్మయ్య, ఉత్రాస్‌పల్లి ఉప సర్పంచ్‌గా ఎండి అలీం, వెంకిర్యాల ఉప సర్పంచ్‌గా పాత్లావత్ రమేష్, విశ్వనాథ్‌పూర్ ఉప సర్పంచ్‌గా జి రాజా నర్సింహ్మారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్‌పల్లిలో కలపాలి

★జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బడంగ్ పేట్ మాజీ కార్పొరేటర్లు, జల్ పల్లి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్ పల్లి డివిజన్ లో కలపాలని బడంగ్ పేట్ మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్ జిహెచ్ఎంసి జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం మాజీ కార్పొరేటర్లు, జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి జిహెచ్ఎంసి జల్ పల్లి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిహెచ్ఎంసి విలీనలో భాగంగా మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్ పల్లి డివిజన్ లో కలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడిపల్లి ప్రాంతానికి సంబంధించిన అతి పురాతన, ప్రాచీనమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం, బాలాజీ కాలనీలను పహాడీ షరీఫ్ డివిజన్ లో కలిపారని, దీంతో తమ గ్రామానికి, ఆలయానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. జిహెచ్ఎంసి విలీన ప్రక్రియలో భాగంగా మార్పులు చేసి, మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్ పల్లి డివిజన్ లో కలిపేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, జల్ పల్లి యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, నాగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం దూళిపాళ పలువురు నాయకులతో కలిసి శుక్రవారం జిహెచ్ఎమ్‌సి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని ఆస్తి విలువలు అంచనా ప్రకారం ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారని, హైద రబాద్‌లో మాత్రం నెలసరి కిరాయి ప్రాపర్టీ ట్యాక్స్ ప్రకారం వసూలు చేస్తున్నారని, హైదరబాద్ లో ఓటరు నమోదు ఒక పద్ధతి ప్రకారం ఉన్నవని, అందుకు బిన్నంగా మణికొండలోని కుటుంబ సభ్యుల ఓట్లు తలా ఒక పోలింగ్ స్టేషన్‌లలో ఉన్నాయని వాటిని సరిచేయాలని కొరారు. మున్సిపల్‌లోని అక్రమకట్టడాలకు అదుపు లేకుండా పోయిందని వాటిని కట్టడి చేయాలని కొరారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సానూకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, షేక్‌ఆరిఫ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, శ్రీధర్, బిందు దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

-అభివృద్ధి చేస్తా -సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) ః కుమ్మెర సర్పంచ్‌గా తనకు అవకాశం ఇస్తే గ్రామా న్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కుమ్మెర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాభివృద్ధే నా లక్ష్యం.... గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు, గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. యువత, మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు తను అండగా ఉండి ఎల్లావేళలా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి దీవించాలని